# తానా పత్రిక

**Telugu Association of North America**

❖ Volume - 32 ❖ Issue - 4 ❖ June 2025




OWN AN
AWARD-WINNING FRANCHISE
bestbrains
LEARNING CENTERS
NOW ENROLLING!
123-456-0000
FREE Placement Test
Certified Teachers
Real Classroom Teaching
Non-Repetitive Curriculum
MATH
CODING
ABACUS
Entrepreneur
45TH ANNUAL
FRANCHISE 500
TOP LOW-COST
2024
2023
2022
With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.
bestbrains
LEARNING CENTERS

Volume-32 Issue-4
June 2025

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; president@tana.org

*Executive Vice President*
**Naren Kodali**
703-371-5029; evp@tana.org

*Immediate Past President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; lachowdary@yahoo.com

*Secretary*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Joint Secretary*
**Venkat Koganti**
(848) 203-2118; venkatkoganti@yahoo.com

*Joint Treasurer*
**Sunil Pantra**
(248) 469-2349; pantrasunil@gmail.com

*Community Services Coordinator*
**Lokesh Konidala**
(469) 585-9064; K.lokesh@outlook.com

*Cultural Services Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
630 776 9394; umakatiki2@gmail.com

*Women Services Coordinator*
**Sohini Ayinala**
678-361-7574; sayinala@gmail.com

*International Coordinator*
**Tagore Mallineni**
314 435 5584; tagore.mallineni@gmail.com

*Sports Coordinator*
**Nagamalleswara Panchumarthy**
6037241437; npanchumarthi@gmail.com

*Councilor-at-large*
**Sateesh Kommana**
214-554-2355; sateesh@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Nagendra Srinivas Kodali**
(404) 290-2076; srinikodali@hotmail.com

*Chairman, Foundation*
**Sasikanth Vallepalli**
(508)329-2217; kant2@outlook.com

*Regional Coordinators*
**Rajesh Yarlagadda**
Appalachian
**Sateesh Chinta**
Capital
**Paramesh Devineni**
DFW
**Venkateswara Rao Singu**
Mid-Atlantic
**Sriharsha Garikapati**
Midwest
**Krishnaprasad Sompally**
New England
**Ramakrishna Vasireddy**
New Jersey
**Deepika Sammeta**
New York
**Neelima Manne**
North
**Sriman N Yarlagadda**
North Central
**Suresh Patibandla**
North West
**Venkat Adusumilli**
Northern California
**Sivalingaprasad Chava**
Ohio Valley
**Sekhar Kolla**
Rocky Mountains
**Imesh Chandra Gutta**
South Central
**Madhukara B. Yarlagadda**
South East
**Sumanth Pusuluri**
South West
**Hemakumar Gotti**
Southern California





తానా మహాసభలకు సిద్ధమైన కమిటీలు
16






ఛార్లెట్, అట్లాంటా లాస్ ఏంజెల్స్‌లలో ధీం-తానా
21-28

తానా త్రోబాల్, వాలీబాల్ పోటీలు
30





అట్లాంటాలో తానా పికిల్‌బాల్ టోర్నమెంట్
32

వంశీ
పొలమారిన జ్ఞాపకాలు
మంత్రాల మూర్తిగారు
46




## ఇంకా...


| | | |
|---|---|---|
| Editorial | ... | 05 |
| TANA President's Message | ... | 07 |
| TANA Executive Committee | ... | 08 |
| TANA Board of Directors | ... | 10 |
| TANA Foundation | ... | 11 |
| TANA Foundation Donation Form | ... | 12 |
| రైతు కోసం తానా | ... | 16 |
| కథ - ఆల్గోరిథమ్ - మధు చిత్తర్వు | ... | 36 |
| 17 ఏళ్ల ఉక్కు సంకల్పం | ... | 44 |
| Glimpses of My Village - *Amar Veluri* | ... | 60 |
| జ్ఞాపకాలు వర్షంలో నువ్వు! వర్షం అవతల నేను! - ఎ. జగన్నాథ శర్మ | ... | 64 |
| కథ - నాలుగో కోతి - జయంతి ప్రకాశశర్మ | ... | 54 |
| సినిమా - మళ్లీ ఖాకీవనంలోకి కథానాయకులు - జలపతి & శ్రీ అట్లూరి | ... | 68 |



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, తానా కార్యవర్గానికీ అందరికీ నమస్కారం!

దాదాపు ఎనిమిది సంవత్సరాలుగా తానాపత్రిక సంపాదకుడిగా బాధ్యతలు నిర్వహించాను. గతంలో మూడు నెలలకొకసారి వచ్చే పత్రికని, మాసపత్రికగా రూపొందించి క్రమం తప్పకుండా ప్రతీ నెలా తీసుకొచ్చాము. మధ్యలో ఒకటి రెండుసార్లు కొన్ని అవాంతరాల వలన పత్రిక రాలేదు. ఇది మినహా, ప్రతీ నెలా పత్రిక అందించాము. గత ఎనిమిదేళ్లుగా వచ్చిన సంచికలన్నీ తానా వెబ్‌సైటులో పొందుపరిచాము.

కేవలం తానా సంస్థ విశేషాలే కాకుండా సినిమా శీర్షికలూ, సీరియల్ నవలలూ, కథలూ, ప్రత్యేక వ్యాసాలు చేకూర్చాము. తెలుగునాట ఎంతోమంది రచయితల రచనలూ, ముఖాముఖీలు వంటివి ప్రచురించాము. సాహిత్యంతోపాటు, తానా సంస్థ చేపట్టే పలు కార్యక్రమాలు అందరికీ చేరేలా ఈ పత్రిక ఉపయోగపడింది.

ఎనిమిది సంవత్సరాలు పత్రిక సంపాదకుడిగా బాధ్యత చేబట్టగలనని ఊహించలేదు. ఈ సంచికతో తానాపత్రిక సంపాదకుడిగా నా బాధ్యత ముగుస్తుంది. ఈ ఎనిమిదేళ్లు నాకు సహాయ సహకారాలందించిన అక్షర సీత గారికీ, వాసిరెడ్డి నవీన్ గారికీ ఎంతో కృతజ్ఞుణ్ణి.

నాకీ అవకాశాన్ని ఇచ్చిన శ్రీ జంపాలగారికి ప్రత్యేక ధన్యవాదాలు.

అలాగే నా ఈ ప్రయాణంలో నాకు మద్దత్తునిచ్చిన తానా అధ్యక్షులు వేమన సతీష్ గారికీ, అంజయ్య చౌదరి గారికీ, జయ్ తాళ్లూరి గారికీ, నిరంజన్ శృంగవరపు గారికీ కృతజ్ఞతలు.

నేనడగ్గానే తమ రచనలు అందించిన తెలుగు రచయితలు-- శ్రీ వంశీ (దర్శకులు) గారికీ, శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ గారికీ, శ్రీ జగన్నాథ శర్మ గారికీ ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే తమ స్వీయ రచనలు అందించిన ఎంతోమంది రచయితలకీ పేరు పేరునా ధన్యవాదాలు.

నా సాహిత్య ప్రయాణంలో ఇదొక మరపురాని మజిలీ. ఎప్పటికీ చెరిగిపోని జ్ఞాపకం.

ధన్యవాదాలతో...

సాయి బ్రహ్మానందం గొర్తి

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA Member Benefits





## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates- Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:**
Corporate Account# 7901-4243-4
Upto 60% off

**Mattress Firm:**Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634
15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt

TANA
TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# President's Message



**NIRANJAN SRUNGAVARAPU**
***President***

తానాపత్రిక పాఠకులకీ, తానా సభ్యులకీ, కార్యకర్తలకీ అందరికీ నమస్కారం!

గమ్యం చేరుకోవడానికి ఒక ధ్యేయంతో చేసే ప్రతీ ప్రయాణం నిర్దిష్ట కాలంలో ముగియక తప్పదు. ఆ గమ్యంలో లభించిన సంతోషాలూ, విజయవంతంగా చేసిన పనులూ అవలోకనం చేసుకున్నప్పుడు కలిగే అనుభూతి మాటల్లో చెప్పలేము. ఎవరికివారే అనుభవించాల్సిన క్షణాలవి.

తానాలో ఈ ప్రయాణం నాకొక మధురానుభూతిని మిగిల్చింది. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం కలిగింది. నాకీ అవకాశం అందించిన తానా సంస్థకీ, సభ్యులకీ, కార్యకర్తలకీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. అందర్నీ కలుపుకొని చేసిన కార్యక్రమాలు మంచి మధురానుభూతిని మిగిల్చాయి.

గతంలో తానా ఫౌండేషన్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు, మన వూరికోసం అనే కార్యక్రమం శ్రీకారం దిద్దుకుంది. నలభై నగరాలలో **4K Run** వంటి కార్యక్రమాల ద్వారా లభించిన ధనాన్ని ఆంధ్రా, తెలంగాణాలో కొన్ని గ్రామాలకి సహాయ కార్యక్రమాల నిమిత్తమై విరాళాలుగా అందజేయడం ఎంతో సంతోషం కలిగించింది.

అలాగే కోవిడ్ సమయంలో మాస్కులు, నిత్యావసర వస్తువులు విరాళంగా ఇచ్చి తానా సంస్థలో నేనూ ఒక భాగం అయినందుకు ఎంతో గర్వపడ్డాను. ఇంకా 'ఆదరణ' అనే స్వయం ఉపాధి కార్యక్రమం రూపకల్పనలో నేను భాగస్వామిని కావడం అదృష్టం. ఇదొక్కటే కాదు, రైతు కోసం, వందే విశ్వమాతరం వంటి కార్యక్రమాల ద్వారా తానా ప్రతిష్ట ఉన్నత శిఖరాలకి చేరిందని గర్వంగా చెప్పగలను.

పాఠశాల కార్యక్రమం ద్వారా అమెరికాలో వున్న తెలుగుపిల్లలకి తెలుగు నేర్పడం వంటి కార్యక్రమాలు నాకెంతో తృప్తిని కలిగించాయి. ఇంకా అనేక కార్యక్రమాలు చేసే అవకాశం నాకు లభించింది. తద్వారా తెలుగువారికి సేవ చేసుకున్నందుకు మరింత సంతోషంగా వుంది.

తానా అధ్యక్ష పదవీకాలం ముగిసినా తానా సభ్యుడిగా ప్రజారంజక కార్యక్రమాలు నిర్వహించాడానికి నేనెప్పుడూ సిద్ధమే! ఈ రెండేళ్ల అధ్యక్ష పదవీకాలంలో నాకు సహాయ సహకారాలు అందించిన తానా కార్యవర్గానికీ, సభ్యులకీ అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

మీ ప్రేమాభిమానలు అందించినందుకు మీకు సాదా కృతజ్ఞుణ్ణి!

మీ
నిరంజన్ శృంగవరపు

# TANA EXECUTIVE COMMITTEE - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Naren Kodali**
*Executive Vice President*



**Anjaiah Chowdary Lavu**
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Secretary*



**Bharath Maddineni**
*Treasurer*



**Venkat Koganti**
*Joint Secretary*



**Sunil Pantra**
*Joint Treasurer*



**Lokesh Konidala**
*Community Service Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Sateesh Kommana**
*Councilor-at-Large*



**Tagore Mallineni**
*International Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Sports Coordinator*



**Dr. Nagendra Srinivas Kodali**
*BOD Chair (Ex Officio)*



**Sasikanth Vallepalli**
*Foundation Chair (Ex Officio)*

# REGIONAL COORDINATORS



**Rajesh Yarlagadda**
*Appalachian*



**Sateesh Chinta**
*Capital*



**Paramesh Devineni**
*DFW*



**Venkateswara Rao Singu**
*Mid-Atlantic*



**Sriharsha Garikapati**
*Midwest*



**Krishna Prasad Sompally**
*New England*



**Ramakrishna Vasireddy**
*New Jersey*



**Deepika Sammeta**
*New York*



**Neelima Manne**
*North*



**Sriman N Yarlagadda**
*North Central*



**Suresh Patibandla**
*North West*



**Venkat Adusumalli**
*Northern California*



**Sivalinga Prasad Chava**
*Ohio Valley*



**Sekhar Kolla**
*Rocky Mountains*



**Madhukara B Yarlagadda**
*South East*



**Emesh Gutta**
*South Central*



**Sumanth Pusuluri**
*South West*



**Hemakumar Gotti**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2023-2025



**Dr. Nagendra Srinivas Kodali**
*Chairman*



**Lakshmi Devineni**
*Secretary*



**Janardhan Nimmalapudi**
*Treasurer*



**Srinivas Lavu**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*President, EC*



**Naren Kodali**
*Ex Officio Member*
*Executive Vice President, EC*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Bharath Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*



**Vidyadhar Garapati**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Vinay Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2023-2025



**Sasikanth Vallepalli**
*Chairman*



**Vidyadhar Garapati**
*Secretary*



**Vinay Maddineni**
*Treasurer*



**Kiran Gogineni**
*Joint Treasurer*



**Ramakrishna Chowdary Allu**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*



**Srinivasa Kukatla**
*Trustee*



**Raja Surapaneni**
*Trustee*



**Srinivas Yenduri**
*Trustee*



**Srinivas Oruganti**
*Trustee*



**Purushotham C Gude**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Sridhar Gottipati**
*Trustee*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________

Address: ______________________________

Email Address: ____________________ Phone: ____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ____________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ______________________________

CV Code: ______________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా

# TARPAULINS



SCAN FOR DONATION





**PER EACH TARPAULIN: $25**

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."

**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# రైతుకోసం తానా

విత్తనం మొలకెత్తాలి...
చేనులో కలుపు పీకాలి...
పంటకు పట్టిన చీడను వదిలించాలి...
అకాల వర్షాలను తట్టుకోవాలి...
ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...
సమాజానికి ఆహారం పెట్టాలి...
తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.
రండి...
'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...
కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

**SUPPORT FARMERS WITH COST-EFFECTIVE, EASY-TO-USE LIGHTWEIGHT SPRAYERS AND PROTECTIVE KITS THAT ENHANCE CROP PRODUCTIVITY AND ENSURE THEIR HEALTH AND SAFETY.**



**PER EACH POWER SPRAYER WITH PROTECTIVE KIT $100**




**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# తానా మహాసభలకు సిద్ధమైన కమిటీలు

ఉత్తర అమెరికా తెలుగుసంఘం (తానా) ప్రతి రెండేళ్ల కోమారు నిర్వహించే మహాసభలకు ఏర్పాట్లు జోరందు కున్నాయి. అమెరికా నలుమూలలా ఉన్న తెలుగువారితో పాటు అమెరికాలోని రాజకీయ ప్రముఖులు, ఇండియాలో ఉన్న రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాల ప్రముఖులు, సినీతారలు, ఇతరులు మహాసభలకు వచ్చి కనువిందు చేస్తుంటారు. ఈసారి తానా 24వ ద్వైవార్షిక మహాసభలు జూలై 3 నుంచి 5వ తేదీ వరకు డిట్రాయిట్ సబర్బ్ నోవైలో ఉన్న సబర్బన్ కలెక్షన్ షోప్లేస్‌లో జరగనున్నవి. ఈ మహాసభల కోసం ఏర్పాటుచేసిన వివిధ కమిటీలతో డిట్రాయిట్‌లోని శ్రీ వేంకటేశ్వర టెంపుల్ ఆవరణలో ఓ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు తానా మహాసభలకు అవసరమైన ప్రణాళికలు, ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తానా మహాసభల ప్రత్యేక సావనీర్ కోసం కమిటీ సభ్యుల ఫోటో సెషన్స్‌ను కూడా నిర్వహించారు.

ఈ కమిటీ సమావేశానికి విచ్చేసిన మైత్రీ మూవీస్ అధినేత, నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ, తానా మహాసభల విజయవంతానికి తనవంతుగా సహకారాన్ని అందిస్తానని చెప్పారు.



ఈ సందర్భంగా యూత్ కమిటీ నాయకులు మాట్లాడుతూ, తామంతా సినిమాల్లో చూపిస్తున్న తెలుగు సంస్కృతిపట్ల ఆకర్షితులవుతున్నామని, మీరు తీసే సినిమాల రిలీజ్ ఫంక్షన్ యూత్ కాన్ఫరెన్స్‌లో ప్రదర్శించాలని అభ్యర్థించారు.








కమిటీ సభ్యుల ఉత్సాహం చూస్తే ఆనందంగా ఉందని కాన్ఫరెన్స్ సమన్వయకర్త ఉదయ్‌కుమార్ చాపలమడుగు అన్నారు. మహాసభలు విజయవంతానికి అందరూ కృషి చేయాలని కాన్ఫరెన్స్ చైర్మన్ నాదెళ్ల గంగాధర్ కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులతో పాటు ఇతర తానా కాన్ఫరెన్స్ నాయకులు పలువురు పాల్గొన్నారు.





ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
24th TANA CONFERENCE
తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం
PLATINUM SPONSOR
AERO VILLAS
AASRITHA
BOGO IS BACK
తానా
తారాగణం
July 3rd - 5th, 2025
VENUE: SUBURBAN COLLECTION SHOWPLACE,NOVI, MICHIGAN
FAMOUS MEATS
TEK Labs Inc
SILVER SPONSOR
Vadilal
ICE CREAMS
SILVER SPONSOR
TENALI DOUBLE HORSE GROUP
SHOORA EB5
Airabella Lake Oconee
BOGO OFFER BUY 1 GET 1
USE CODE: TANA2025
GENERAL REGISTRATION (JULY 4TH, 5TH)
BOGO OFFER VALID TILL JUNE 15TH, 2025
BUY 1 ADULT TICKET FOR $175, GET 1 TICKET FREE
BUY 1 KID TICKET FOR $50, GET 1 KID TICKET FOR FREE
Register Now: https://tanaconference.org/event-registration.html

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# 24th TANA CONFERENCE

## తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం

**July 3rd - 5th, 2025**

**VENUE: SUBURBAN COLLECTION SHOWPLACE, NOVI, MICHIGAN**












**Conference Team:**

**Udaya Kumar Chapalamadugu**
Coordinator

**Gangadhar Nadella**
Chairman

**Srinivas Koenru**
Co-Coordinator

**Sunil Pantra**
Director

**Kiran Duggirala**
Secretary

**Jogeswara Rao Peddiboyina**
Treasurer

**Neelima Manne**
Regional Representative-North

www.tanaconference.org

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# 24th TANA CONFERENCE

తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం

**July 3rd - 5th, 2025**

**Venue:**
Suburban Collection Showplace,
Novi, Michigan





# ధీం-తానా





## 2025

**Dhim TANA Team:**

Neelima Manne
Chair

Kusuma Akkireddy
Co-Chair

Subratha Gaddam
Co-Chair

Swapna Ellendula
Co-Chair

Archana Chavalla
Co-Chair

Manjeera Paladugu
Co-Chair

**Conference Team:**

Udaya Kumar Chapalamadugu
Coordinator

Gangadhar Nadella
Chairman

Srinivas Koneru
Co-Coordinator

Sunil Pantra
Director

Kiran Duggirala
Secretary

Jogeswara Rao Peddiboyina
Treasurer

Neelima Manne
Regional Representative-North

www.tanaconference.org | www.dhimtana.tanaconference.org

# తానా థీమ్-తానా పోటీలు

## ఛార్లెట్‌లో థీమ్-తానా

ఉత్తర అమెరికా తెలుగుసంఘం (తానా) ద్వైవార్షిక మహాసభలు జూలై 3,4,5 తేదీల్లో జరగనున్న సందర్భాన్ని పురస్కరించుకుని వివిధ నగరాల్లో థీమ్ తానా పోటీలను నిర్వహిస్తున్నది.

ఇందులో భాగంగా ఛార్లెట్‌లో నిర్వహించిన థీమ్ తానా పోటీలకు మంచి స్పందన వచ్చింది. దాదాపు 14 గంటలపాటు జరిగిన ఈ పోటీల్లో ఎంతోమంది పాల్గొన్నారు. మిస్ టీన్ తానా, మిస్ తానా, మిసెస్ తానా, చిలక గోరింక, సోలో సింగింగ్, గ్రూపు డ్యాన్స్ విభాగాల్లో పోటీలు జరిగాయి. దాదాపు 255 మంది ఇందులో పాల్గొని వివిధ పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో విజయం సాధించిన విజేతలు తానా మహా సభల వేదికపై జరిగే ఫైనల్ పోటీలకు ఎంపికయ్యారు. అద్భుతమైన కార్యక్రమాలతో, అంకితభావంతో 60





మందితో కూడిన వాలంటీర్లు ఈ కార్యక్రమ విజయవంతానికి కృషి చేశారు. ఈ పోటీలను తిలకించేందుకు 1200 మందికి పైగా ప్రేక్షకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలను కూడా నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

ఈ వేడుకల్లోనే ఫాదర్స్ డే వేడుకలను కూడా వైభవంగా నిర్వహించారు. మూడుతరాల వారిని వేదిక పైకి పిలిపించి వారిచేత మాట్లాడించి, కేకును కట్ చేయించారు. ఈ వేడుకల్లో తాత, తండ్రి, మనవళ్లు కలిసి పాల్గొని వేడుకలకు నిండుదనం తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి యాంకర్, ఎంసిగా ఝాన్సీ అబ్బూరి వ్యవహరించారు. మిస్ యూనివర్స్ ఇండియా యుఎస్ఎ


TELUGU ASSOCIATION OF NORTH AMERICA
24th TANA CONFERENCE
TANA


TANA









2024 అమెలియా మల్లారెడ్డితోపాటు క్లాసికల్ డ్యాన్సర్ సాయి మౌనిక సజ్జ, న్యూ ఇంగ్లాండ్ ఆర్‌ఆర్ కృష్ణప్రసాద్ సోంపల్లి తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు వచ్చిన వారి కోసం రాఫిల్స్, షాపింగ్, ఫేస్ పెయింటింగ్, హెన్నా, మెహందీ వంటివి ఏర్పాటుచేశారు.

ఈ సందర్భంగా తానా నాయకులు మాట్లాడుతూ, డిట్రాయిట్ నగరంలోని నోవిలోని సబర్బన్ కలెక్షన్ షోప్లేస్‌లో జరగనున్న తానా 24వ మహాసభలను అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంతోమంది ప్రముఖులు వస్తున్నారని చెప్పారు. రాజకీయ నాయకులతోపాటు, సినిమా హీరోలు, హీరోయిన్‌లు, సంగీత దర్శకులు, నేపథ్యగాయనీ గాయకులు, బిజినెస్‌రంగ ప్రముఖులు, సాహితీవేత్తలు ఇలా వివిధ రంగాలకు చెందినవారంతో ఒకే వేదికపై చూసే అవకాశం ఈ మహాసభల ద్వారా లభిస్తోందని, ఛార్లెట్, ఇతర చుట్టుప్రక్కల ఉన్న తెలుగు వాళ్లంతా కుటుంబసమేతంగా ఈ మహాసభలకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఛార్లెట్ రాలీలో ఉన్న తానా నాయకులు నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, కిరణ్ కొత్తపల్లి, రాజేష్ యార్లగడ్డ, రవి వడ్లమూడి, మాధురి ఏలూరి, నిత్య గింజుపల్లి, హరిణి వరదరాజన్, హేమ దాసరి, శ్రీదేవి సుంకర, పట్టాభి కంఠంనేని, రమణ అన్నే తదితర నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. రమేష్ మూకుళ్ల, ప్రశాంత్ బొక్క, జానకి గోల్వి సహక రించారు.

# అట్లాంటాలో ధీమ్-తానా

ధీంతానా పోటీలు జూన్ 8న అట్లాంటాలో ఘనంగా నిర్వహించారు. దులూత్ పట్టణం, జేడ్ బాంక్వెట్స్‌లో నిర్వహించిన ఈ పోటీలలో ముందుగా సోలో సింగింగ్, గ్రూప్ డాన్స్ పోటీలు నిర్వహించారు. అనంతరం మిస్ టీన్ తానా, మిస్ తానా, మిసెస్ తానా పోటీలు నిర్వహించారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన వారిని శాలువా మరియు పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. వివిధ విభాగాల విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా మెడల్స్, ట్రోఫీస్, క్రౌన్ అందించారు. తానా కళాశాల, తానా పాఠశాల వివరాలను పంచుకున్నారు. తానా పాఠశాల విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.

ఈ సందర్భంగా తానా నాయకులు డెట్రాయిట్‌లోని నోవైలో జూలై 3 నుంచి 5వ తేదీ వరకు జరగనున్న తానా 24వ మహాసభలకు అందరినీ ఆహ్వానించారు. పలు జాతీయ, స్థానిక తెలుగు సంఘాల ప్రతినిధులు అట్లాంటా ధీం-తానా పోటీలకు విచ్చేసి తమ మద్దతు తెలిపారు. వాలంటీర్స్‌కి డిన్నర్ ఏర్పాట్లు చేశారు. స్థానిక అట్లాంటా తెలుగు సంఘం 'తామా' ఈ కార్యక్రమానికి కోహోస్ట్‌గా వ్యవహరించింది. మాలతి నాగభైరవ, సోహిని




అయినాల, పూలని జాస్తి, ఆర్తిక అన్నే, పావని గద్దె, లక్ష్మి మండవల్లి ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించారు.

తానా సౌత్‌ఈస్ట్ ప్రాంతీయ కార్యదర్శి మధుకర్ యార్లగడ్డ సారథ్యంలో తానా నాయకులు అంజయ్య చౌదరి లావు, శ్రీనివాస్ లావు, వినయ్ మద్దినేని, కిరణ్ గోగినేని, భరత్ మద్దినేని, అనీల్ యలమంచిలి తదితరులు ఈ పోటీలకు విచ్చేసారు. ఈ కార్యక్రమానికి హాజరూనవారికి, స్పాన్సర్లకు తానా నాయకులు ధన్యవాదాలు తెలిపారు.




ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
24th TANA CONFERENCE
తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం
July 3rd - 5th, 2025
Venue: Suburban Collection Showplace, Novi,
PLATINUM SPONSOR
AERO
ASSOCIATION WITH
USA




July 3rd - 5th, 2025
Venue: Suburban Collection Showplace, Novi, Michigan
PLATINUM SPONSOR
AERO


TANA CONFERENCE
తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం




ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
24th TANA CONFERENCE
తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం
July 3rd - 5th, 2025

# లాస్ ఏంజెల్స్‌లో థీమ్ తానా 2025

లాస్ ఏంజెల్స్ లో నిర్వహించిన థీమ్ తానా పోటీలకు మంచి స్పందన వచ్చింది.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన నందన్ పొట్లూరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్లాసికల్ సోలో సింగింగ్, ఫిల్మీ సింగింగ్, గ్రూపు డ్యాన్స్ విభాగాలతో ప్రేక్షకులను అలరింప చేసారు. ముఖ్యంగా జూనియర్ కేటగిరి, సబ్ జూనియర్ కేటగిరి పిల్లలు వారి పాటలు, నృత్యాలతో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టాస్క్, లాటా, నాట్స్, ఆలంబన ఫౌండేషన్, ఏకం యుఎస్ఎ, లారా, తానా ప్రతినిధులు హాజరై విజేతలకు మెడల్స్, ట్రోఫీలు బహుకరించారు.

ఈ కార్యక్రమానికి లాస్ ఏంజెల్స్‌లో ఉన్న పలువురు తానా నాయకులు, లోకల్ ఆర్గనైజేషన్ నాయకులు హాజరై విజయవంతం చేశారు.

పూర్వపు తానా రీజినల్ ప్రతినిధి, సురేష్ కందేపు మాట్లాడుతూ తానా టీమ్ స్క్వేర్ గురించి వివరించారు.

ప్రస్తుత తానా రీజినల్ ప్రతినిధి హేమకుమార్ గొట్టి మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం కావటానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.









July 3rd - 5th, 2025
Venue: Suburban Collection Showplace, Novi, Michigan

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# TANA Matrimony

## DREAM IT. BELIEVE IT. MAKE IT HAPPEN!

# 50% OFF

## REGISTRATIONS

**OFFER VALID TILL JUNE 30TH, 2025**

PROMO CODE

**UGADI2025**

TANA Matrimony Portal

## NEW BEGINNINGS IN NEW YEAR

**AARTHIKA ANNE** | **SOHINI AYINALA**
Chair | Advisor

POOLANI JASTI | LAKSHMI PALETI | LAKSHMI SURYADEVARA

# తానా త్రోబాల్, వాలీబాల్ పోటీలు విజయవంతం



జూలై 3 నుంచి 5వ తేదీ వరకు డిట్రాయిట్ సబర్బ్ నోవైలో ఉన్న సబర్బన్ కలెక్షన్ షోప్లేస్‌లో జరగనున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 24వ ద్వై వార్షిక మహాసభలను పురస్కరించుకుని డిట్రాయిట్‌లో వివిధ ఆటల పోటీలను తానా కాన్ఫరెన్స్ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా త్రోబాల్, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 500మందికి పైగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో డెట్రాయిట్ డ్రాగన్స్, డ్రేక్ చీతాస్, క్లీవ్‌ల్యాండ్ సెట్టర్స్, ఫార్మింగ్టన్ ఫైటర్స్ విజేతలుగా నిలిచారు.

ఈ పోటీల్లో విజేతలుగా డెట్రాయిట్ డ్రాగన్స్, రన్నరప్స్‌గా డెట్రాయిట్ ఛాంప్స్ నిలిచారు. తుషార, మోనీని వ్యక్తిగత క్రీడాకారులుగా ప్రకటించారు. బిగినర్స్ విభాగంలో విజేతలుగా డ్రేక్ చీతాస్, ఇంటర్మీడియట్ విభాగంలో విజేతలుగా క్లీవ్‌ల్యాండ్ సెట్టర్స్, రన్నరప్‌గా కూలీ పద్దె, అడ్వాన్స్‌డ్ విభాగంలో విజేతలుగా ఫార్మింగ్టన్ ఫైటర్స్, రన్నరప్‌గా నైట్‌ఫ్యూరీస్ నిలిచింది. వ్యక్తిగత ప్రశంసలు టోనీ, శ్రీకాంత్‌లకు లభించాయి.

ఈ సందర్భంగా విజేతలకు కాన్ఫరెన్స్ కో ఆర్డినేటర్ ఉదయ్‌కుమార్ చాపలమడుగు, డైరెక్టర్ సునీల్ పాంత్ర, సెక్రటరీ కిరణ్ దుగ్గిరాల తదితరులు బహుమతులను అందించారు. డిట్రాయిట్ తెలుగు అసోసియేషన్ ఈ టోర్నమెంట్ నిర్వహణలో పాలుపంచుకుంది. ఈ టోర్నీలో పాల్గొని విజయవంతం చేసిన క్రీడాకారులందరికీ తానా నాయకులు ధన్యవాదాలు తెలిపారు.









# అట్లాంటాలో తానా పికిల్ బాల్ టోర్నమెంట్

తానా మహాసభలను పురస్కరించుకుని జూన్ 22న గ్రేటర్ అట్లాంటా, ఆల్ఫారెట్టాలోని ఫోర్టియస్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన తానా పికిల్‌బాల్ టోర్నమెంట్ విజయవంతమైంది. ఈ టోర్నమెంట్‌లో యాభైకి పైగా టీమ్‌లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ విజయవంతానికి తానా నాయకులు, వలంటీర్లు కృషిచేశారు.

తానా మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు ఈ టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన దిశానిర్దేశం చేయగా, బోర్డ్ డైరెక్టర్ శ్రీనివాస్ లావు మార్గదర్శకత్వం చేశారు. భరత్ మద్దినేని (కోశాధికారి), వినయ్ మద్దినేని (ఫౌండేషన్ కోశాధికారి), కిరణ్ గోగినేని (ఫౌండేషన్ జాయింట్ కోశాధికారి), మధుకర్ యార్లగడ్డ (ప్రాంతీయ ప్రతినిధి – సౌత్ ఈస్ట్) టోర్నమెంట్‌ను పర్యవేక్షించారు. తానా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నాగ పంచుమర్తి టోర్నమెంట్ రూపకల్పనతోపాటు సజావుగా జరిగేలా చూశారు. చలమయ్య బచ్చు, లక్కీ, ఉదయ్ తదితరులు టోర్నమెంట్ విజయానికి అవసరమైన మద్దతును అందించారు. వీరితోపాటు ఈ టోర్నమెంట్ విజయానికి సహకరించిన సోహిని అయినాల (మహిళా సేవల సమన్వయకర్త), శశి దగ్గుల, చందు, లక్ష్మి, ఉదయ్, ఎజెలకు తానా నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.










FORTIUS
BADMINTON | PICKLEBALL
TANA
1
2


TANA
A&F CO.
1
2


TANA
A&F CO.
1
2


Lakeland
Wealth Management
www.LakelandWealth.com
Money Management
Financial Planning
Personalized Portfolios
Sreeni Meka, CFA, CFP®
901.337.4815


Realtor with Integrity, honesty and the ability to get the deal done.
INTERO REAL ESTATE
Specializations
•Buyers Agent
•Sellers Agent
•Residential Specialist
•Investment property expert.
Areas served:
East Bay
South Bay
Sacramento
Syed Ahmed. DRE # 01511950
Ph: +1 (925) 980-2106
Syed.ahmed762@gmail.com

# TEKLabs Inc

*Kindling the Thirst for Knowledge*

*Learn/Practice/Innovate/Master you skills in Advanced Embedded Systems*

## ARE YOU AN ELECTRICAL / ELECTRONICS / COMPUTER ENGINEERING STUDENT ?

## SHAPE UP YOUR SKILLS IN COMPETITIVE EMBEDDED DOMAIN



**Aerospace**



**Automative**



**Medical**




**Industraial Automation**

## WHAT WE OFFER

- Excellent Instructors with over 15 years industry experience
- Hands on job oriented training with real time projects
- 24x7 Lab Access for students to practice and learn
- Help with resume preparation
- Help with interview questions
- Interview support
- On-project support
- Marketing Team for a quick placement on a client project
- E-Verified employer
- Excellent referral bonus program
- Small class size so you get personal attention from the instructor
- Competitive Salary (Percentage Ratio)
- H1B Visa & GC sponsorship
- Free Accommodation is available in MI for Students and out-of-town applicants for the duration of the Training Program and until Placement on Client Project.

## For More Details

24155 Drake Rd Suite 200-B, Farmington Hills Michigan - 48335

**Phone:** (248) 246-1865 | **Email-Id:** info@teklabsinc.com

కథ

# ఆల్గోరిథమ్

* మధు చిత్తర్వు

లిఫ్ట్ తిన్నగా కారు పార్కింగ్‌లోకే దిగుతుంది.

లిఫ్ట్ తలుపులు తెరుచుకున్నాయి. రావ్ బయటికి వచ్చాడు.

పెద్ద కారు గ్యారేజీ. కార్లు ఎవరెవరివో గుర్తుపట్టడం కష్టం. డజన్లకొద్దీ కార్లు. ఎ, బి, సి బ్లాక్‌లలో పార్క్ చేసి వున్నాయి. సి–బ్లాక్ వైపు నడిచాడు.

"హలో మిస్టర్ రావ్, నేనిక్కడ..." దూరంగా బూడిదరంగు వున్న పెద్ద సెలూన్ కారు లైట్లు వెలిగి ఆరుతున్నాయి.

"గుడ్ ఈవినింగ్ సార్," అంటోంది కారులోంచి వచ్చే యాంత్రిక స్వరం.

పుష్పక్ 2050... టివిఎస్ 9999 నంబరు కారు తనదే.



దగ్గరకి వెళ్లి డోర్ ప్యానెల్‌మీద బొటనవేలు పెట్టాడు. టక్‌మనే చప్పుడుతో కారు డోర్ తెరుచుకుంది. లోపల లైటు వెలిగింది.

"వెల్కమ్! ఈరోజు ఎనిమిది గంటలకే దక్కన్ క్లబ్‌లో డిన్నర్ వుంది మీకు. షల్ ఐ టేక్ యూ? లేక మీ ప్రోగ్రాం మారిందా?" పుష్పక్ ప్రశ్నించింది.

"దక్కన్ క్లబ్, మారేడ్‌పల్లి, సికింద్రాబాద్. ఆటో నావిగేషన్. స్పీడ్ గంటకి అరవై కిలోమీటర్లు దాటద్దు!" అని డాష్ బోర్డ్‌లోని మైక్‌లో మాట్లాడాడు.

మళ్లీ ఫింగర్ ప్రింట్ బొటనవేలి ముద్ర ఇగ్నిషన్ ప్యానెల్ మీద వేశాడు.

"ఓ.కె. మాస్టర్. 30 నిముషాలు పడుతుంది. ETA అక్కడికి చేరుకునే సమయం ఏడు ఏభై అయిదు నిముషాలు."

ఇప్పుడు కారు స్టార్ట్ అయింది. ఏ.సి ఆన్ అయింది. దానితోబాటే డాష్ బోర్డ్‌లోని కంప్యూటర్ వెలిగి మ్యాప్ కనబడసాగింది. సన్నటి సితార్ సంగీతం స్పీకర్లలో.

''బయలుదేరుతున్నాం మాస్టర్! మ్యూజిక్ మార్చాలా."

"వద్దు! ఆటోమాటిక్ రివర్స్ అండ్ గో!"

ఒళ్లంతా వజ్రాలు ధరించి మెరిసిపోయే, నాట్య కత్తెలా కారు, దాని బయట అంతా మెరిసి ఆరే దీపాలు.

అది తనంతట తానే మెల్లగా రివర్స్ చేసుకుని పార్కింగ్ లాట్ ర్యాంప్ దగ్గర గేర్ మార్చుకొని బయటకు వెళ్లే దారి గేటు దగ్గర ఒక నిముషం ఆగి, అక్కడ వాచ్‌మన్ చెకింగ్ పూర్తియ్యాక, రోడ్డు మీద లాఘవంగా ముందుకు సాగింది.

స్టీరింగ్ వుంది. కాని ఈరోజు రావ్ దానిని వాడటంలేదు. అలసటగా వుంది. తన బిజినెస్‌లో తీవ్రమైన ఆర్థిక నష్టాలు చవిచూసిన రోజు! సుమారు పది కోట్లు! తను బిజినెస్ చేసే గ్రానైట్ ధర తగ్గింది. దానితో నష్టం. ఆ బాధలో వున్నాడు.

ఇవాళ కాకపోతే డబ్బు మళ్లీ రేపు వస్తుంది. కాని నష్టం నష్టమే. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర తగ్గితే హఠాత్తుగా, తను ఏం చేయగలడు! కస్టమర్‌లు ఇళ్లు కట్టడంలేదు. ఎందుకంటే ఎక్కడో యుద్ధం, మరెక్కడో మహమ్మారి ప్రబలం. దాంతో డిమాండ్ తగ్గింది.

ఈరోజు కొంచెం క్లబ్‌లో రిలాక్స్ అవాలని వుంది.

ఆటోమాటిక్, డ్రైవర్ లేని కారు అది. పుష్పక్ అని మోడల్, రోడ్డుమీద తనే వెళ్లిపోతుంది. అన్నీ తానే గుర్తు పడుతుంది. రూట్ కంప్యూటర్‌లో నోటితో చెబితే GPS అనుసంధానం చేసుకుని వెళ్లిపోతుంది.

కారు ముందు సీట్ తెరలో చుట్టూ వున్న దృశ్యాలు, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపిస్తున్నాయి. ఆ మెరిసే లైట్లు అది డ్రైవర్ లేని కారు, అని అందరికీ తెలిసేందుకే వుద్దేశించినవి.

జాగ్రత్తగానే వెళుతుంది. తిరిగి వచ్చేటప్పుడు తీసుకువస్తుంది. ఎవరైనా అడ్డు వస్తే ఆగుతుంది. చుట్టు పక్కల ప్రాంతాలని కూడా గుర్తుపడుతుంది.

'పుష్పక్' అమెరికా 'ఫ్యూచర్ విజన్ కంపెనీ' ఇండియాలో కూడా తయారుచేస్తున్న తెలివైన కారు.

*

కొన్ని దశాబ్దాల క్రితం నుంచే ఫ్యూచర్ విజన్ కంపెనీ, ఎలక్ట్రిక్ కార్లు, డ్రైవర్ లేని కార్లు తయారు చేయడం మొదలుపెట్టింది. ఒక ఐదేళ్లుగా అవి ఇండియాకీ వచ్చాయి.

ఇది విచిత్రమైన మానవ నిర్మిత వాహనం, దీని ఒంటినిండా 'సెన్సార్లు' ఇంజన్ అంతా కంప్యూటర్, దాని లోని కృత్రిమమేథకీ అనుసంధానం అయివుంటుంది. మనం ఎలా కావాలంటే అలాంటిది ప్రోగ్రామ్ చేసి ఆ ప్రోగ్రాం ఏర్పాటుచేసి డెలివరీ ఇస్తారు. ఆ ప్రోగ్రాం అంతా, ఆల్గోరిథమ్‌లో వుంటుంది. అది గూగుల్ GPS వ్యవస్థకి అనుసంధానం అయివుంటుంది. బేటరీ కార్లు ఎక్కువ స్పీడ్ వెళ్లకపోయినా సిటీ ప్రయాణానికి సరి పోతాయి. ఇంధనం, అంటే పెట్రోల్‌తో నడిచేవీ వున్నాయి. అయితే ఇవి ప్రయాణించడానికి మంచి రోడ్లు, మంచి ట్రాఫిక్ సిగ్నల్స్ వుండాలి. డ్రైవర్‌కి తెలీకుండానే కారు సెన్సార్లతో రోడ్డు మీద గీతలు, లైట్ల రంగును బట్టి వేగం, దిశ మారుస్తుంది. అల్లంత దూరాన వున్న కార్లనీ,

వెనకాల ఓవర్ టేక్ చేసే కార్ల వేగానితో అంచనా వేసి తప్పిస్తుంది. ఎవరైనా అడ్డం వస్తే తనని ఆపుకుంటుంది. ఆ అవరోధం దూరం నుంచే పసిగడుతుంది. అయితే డ్రైవర్ స్వంతంగా కూడా డ్రైవింగ్ చేసుకునే సదుపాయం కూడా వుంది. డ్రైవర్, లేక యజమాని మనస్తత్వం బట్టి అతను ఎక్కడకి వెళ్తున్నాడో, అతని ఆరోగ్యం, బి.పి, పల్స్, శరీర ఉష్ణోగ్రతని కూడా మానిటర్ చేస్తుంది.

తాగి వున్నప్పుడు, మనసు బాలేనప్పుడు ఆటో ఆల్గోరిథమ్‌లో డ్రైవింగ్ అని స్విచ్ నొక్కుతాడు రావ్.

ఈ రోజు 'మూడ్'లోనే లేదు. అందుకనే పుష్పక్‌ని 'ఆటోమాటిక్' మోడ్‌లో వుంచాడు.

*

క్లబ్ గేట్ కారుని దూరం నుంచి చూస్తూనే ఆటో మెటిగ్గా తెరుచుకుంది. కారు కంప్యుటర్ నుంచి గేట్ కీపర్ కంప్యూటర్‌కి సందేశం ముందే వచ్చింది.

అతి నేర్పుగా కొండమీదికి చుట్టు తిరిగి వెళ్లే దారిలో లాఘవంగా తిరిగి దక్కన్ క్లబ్ సింహద్వారం ముందు ఆగింది కారు.

"మాస్టర్, వచ్చేసాం!" యాంత్రిక స్వరం చెప్పింది.

"ఓ.కే. గో పార్క్ యువర్సెల్ఫ్!" రావు దిగి లోపలికి నడిచాడు. కారు తనంట తానే వెళ్లి క్రిందకి దిగి పార్కింగ్ స్లాట్‌లో ఖాళీది చూసుకుంది. ముందుకి వెళ్లి రివర్స్ చేసుకుని, వార్నింగ్ సంగీతం ఇస్తూ ఆటో పార్క్ చేసుకుంది.

ఆ తర్వాత దాని లైట్లు ఆరిపోయాయి.

కాని దాని మెదడు 'ఆల్గోరిథమ్' పనిచేస్తూనే వుంది.

*

క్లబ్‌లో కొంతమంది అతన్ని చూసి, "హలో రావ్, గుడ్ ఈవెనింగ్!'' అని పలకరించారు. ''రా కూర్చుందాం," అన్నారు.

రావ్ పేకాడడు. అతనికి క్లబ్‌కి వచ్చి ఒంటరిగా కూర్చుని తాగటం ఇష్టం. ఒక్కోసారి ఎవరన్నా క్లోజ్ ఫ్రెండ్స్ వుంటే రాజకీయాలు, సినిమాలు గురించి కాసేపు మాట్లాడుతాడు. రెండు డ్రింక్స్ అయ్యాక మంచి బిరియానీ, పాయాలాంటివి తిని, చాక్లెట్ ఐస్‌క్రీమ్ తింటాడు.

ఇంట్లో భార్య, తన కిట్టీ పార్టీలతో, సీరియల్స్ చూడటంలో మునిగి వుంటుంది. ఇద్దరు పిల్లలు పెద్దవాళ్లే, ఎం.బి.ఏ చదువుతున్నారు. ఆస్ట్రేలియా వెళ్లి చదువు తున్నారు. జూబిలీహిల్స్‌లో 31వ స్ట్రీట్‌లో లోపలికి వుంది అతని బంగళా. బయటకి మామూలుగా కనిపించినా లోపల అన్ని సౌకర్యాలు వుంటాయి.

ఈరోజు డబ్బు పోయిన విచారంలో వున్నాడు. రెండు కాదు నాలుగు దాకా సింగిల్ మాల్ట్ విస్కీ పెగ్‌లు తాగేశాడు. చాలా చికెన్, మటన్, ఫిష్, స్నాక్స్ తినేశాడు. పదకొండు గంటలకి లేచాడు. డబ్బు కోసం డబ్బు సంపా దిస్తాడతను. అదో వ్యసనం. అన్నిట్లో లాభాలు రావాలి. ఆస్తి వంద కోట్లుంటే అప్పు తొంభై కోట్లుంది. ప్రస్తుతం పది కోట్లు నష్టం అయితే, వాల్యూ తనది.

'లేదులే, మళ్లీ సంపాదించుకోవచ్చు,' తనకి తానే చెప్పుకుని బయటకి నడవసాగాడు.

బేరర్ ఇచ్చిన బిల్ చూసి తల పంకించి సంతకం పెట్టాడు. క్లబ్ మెంబర్‌గా ఆ ప్రివిలేజ్ వుంది. దక్కన్ క్లబ్ కొండలాంటి ఎత్తైన ప్రదేశంలో వుంది.

క్లబ్ సింహద్వారం బయట నిలబడి, సెల్ ఫోన్‌లో నంబర్ నొక్కాడు.

"కమింగ్ మాస్టర్!" మెసేజ్ వచ్చింది.

మళ్లీ మెరిసే నగలతో అలంకరించిన అప్సరసలా లైట్లు వెలుగుతూ ఆరుతూ, పుష్పక్ అతని ఎదురుగా వచ్చి ఆగింది.

"హలో! మాస్టర్!" అతన్ని గుర్తుపట్టింది.

రావ్ ఫింగర్ ప్రింట్ వెనక డోర్ మీద ప్యానెల్‌లో వేస నిలబడ్డాడు

తలుపు తెరచుకుంది. "మీరు తాగివున్నారు మాస్టర్! ఆల్కహాల్ లెవెల్ 60% ఉంది. బి.పి. పెరిగింది. 170/110. విశ్రాంతి తీసుకోండి, లేదా ఆటో డ్రైవ్‌లో వెళ్లాలి. మీరు కారు నడపలేరు."

అతనికి కోపం వచ్చింది. ఈ కారు అనేది ఓ యంత్రం. అయినా తనకి చెబుతోంది.

"అందుకేగా నిన్ను కొన్నది! బుద్ధున్నవాడెవడూ ఇప్పుడు డ్రైవ్ చేయడు!" అని ముందుకు వంగి ఫింగర్ ప్రింట్ ఫ్రంట్ ప్యానెల్ మీద వేసి అరిచాడు "గో! హడోమ్! ఆటో పైలట్ ! ఎక్కువ స్పీడ్. రాత్రేగా! 80 కి.మీ. దాకా పో! "

"మోడ్"

మోడ్ అంటే, ఎమర్జన్సీ వచ్చినప్పుడు ఏం చేయాలి, ఎలా డ్రైవ్ చేయాలి అని.

కొన్ని నెలల క్రితం కారు కొన్నప్పుడు ఈ వివరాలన్నీ వాళ్లకి చెప్పాడు. అమ్మే షోరూం వాడు ఆప్షన్లు అడిగాడు. అనుకోని అవాంతరం వస్తే ఎలా డ్రైవ్ చేయాలి. ఆగాలా వద్దా?

ఆగాలి!

దొంగలు, దోపిడిదారులు అడ్డు వస్తే? పోలీస్‌కి మెసేజ్ ఇవ్వాలి.

వృద్ధులు కాని, పిల్లలు కాని అడ్డం వస్తే... ముఖ్యంగా ఎవర్ని రక్షించాలి. ఆప్షన్ అడిగారు. ఇది చాలా చిక్కు ప్రశ్న. చాలామంది వృద్ధులు అయితే పట్టించుకోవద్దని అంటారు. కారులో వున్న ప్రయాణికుడి భద్రతే ముఖ్యం. చాలా తక్కువమంది మాత్రమే కారులోని వారి కంటే బయట అడ్డం వచ్చిన పిల్లల ప్రాణాలు ముఖ్యం అనే ప్రాధాన్యతని ఇస్తారు.

వారిలో కొంతమంది, ఎట్టి పరిస్థితులలో కారులోని ప్రయాణికుల భద్రతే ముఖ్యం అనే ప్రాధాన్యతని ఎన్నుకుంటారు.

"యూ ఫూల్! నేనే ముఖ్యం, నా రక్షణే ముఖ్యం." మోడ్ సినే సెలక్ట్ చేయాలి. ఏం ప్రమాదం జరిగినా సరే జూబిలి హిల్స్ పోలీస్ స్టేషన్‌కి, అండ్ నా వైఫ్ మిసెస్ రావ్‌కి కాల్ చేయి."

"ఓ.కే మాస్టర్. బెల్ట్ పెట్టుకోండి! నిద్రపోండి!"

"బెల్టెందుకు?" విసుక్కున్నాడు రావ్.

"అది లేకపోతే ఎయిర్ బ్యాగులు రావు. మీకు రక్షణ వుండదు. నేను కూడా ప్రయాణం మొదలుపెట్టను. YOUR SAFETY FIRST."



బెల్ట్ క్లిక్‌మంది.

ఆ తర్వాత పుష్పక్ బయలుదేరింది. జి.పి.ఎస్‌లో జూబిలిహిల్స్ రోడ్ నెంబర్ 31లో 149/ఎ నెంబర్ బంగళాకి రూట్ ప్రత్యక్షమయింది. మ్యాప్ మాట్లాడు తోంది.

"స్టార్టింగ్. డిసెండింగ్ హిల్. కొండ దిగుతున్నాం. కుడివైపుకి, ఎడమవైపుకి గేట్. ఇప్పుడు ఎస్.డి. రోడ్."

ఇలా... చెబుతూనే వుంది.

రావ్ నిద్రలోకి జారుకున్నాడు.

*

ఆల్గోరిథమ్ మాత్రం నిద్రపోలేదు. అది గూగుల్ మ్యాప్ చూస్తూ నిర్ణయాలు తీసుకుంటూనే వుంది. దానికి కారు బయట శరీరానికి వున్న LIDAR అనే సెన్సార్ నుంచి సమాచారం వస్తోంది. LIDAR అంటే కాంతిని, ధ్వనిని 360 డిగ్రీల చుట్టూ ప్రసరింపచేసి, అవి తిరిగి పరావర్తనం చెంది వచ్చే సమయాన్ని బట్టి చుట్టూ వున్న కదిలే, కదలని, జీవ నిర్జీవ వస్తువులని కనిపెట్టి హెచ్చరిక చేసే వ్యవస్థ. కారు ముందున్న కెమెరా ట్రాఫిక్ లైట్లుబట్టి కారుని ఆపడం, పోనీయడం చేస్తుంది. రోడ్డు పరిస్థితుల బట్టి కారు వేగం హెచ్చుతూ, తగ్గుతూ ఆగుతూ 31 స్ట్రీట్ జూబ్లిహిల్స్ రోడ్‌లోని అతని బంగళాకి ప్రయాణిస్తోంది.

అదృష్టం. అంత ట్రాఫిక్ లేదు.

రావ్, మద్యం మత్తులో నిద్రపట్టి ఇంకా గాఢనిద్రలో విహరిస్తున్నాడు.

కారు జూబ్లీహిల్స్ ఫ్లై ఓవర్ నుంచి అలవోకగా దిగింది. జూబిలీహిల్స్ రోడ్‌లో 'క్రూయిజ్' వేగంతో నడుస్తోంది. దాని వెలిగి ఆరే లైట్లు, టాప్ మీద వున్న డిష్ ఏంటెన్నా చూసి అందరూ ఇది డ్రైవర్ లేని కారు అని గుర్తుపట్టగలరు. తప్పించుకుని వెళ్లే వాహనాలు వెళు తున్నాయి. కొన్ని దానిని వెళ్లనిస్తున్నాయి.

*

పరంధామయ్యగారు అంత అర్ధరాత్రివేళ నిద్రపట్టక నడుస్తూ వస్తున్నారు. వయస్సు డెబ్భై సంవత్సరాల పైనే వుంటాయి. అపర్ణ కాంప్లెక్స్ జూబిలిహిల్స్ రోడ్ 29లో ఒక చిన్న అపార్టమెంట్‌లో వుంటారు, ఆయన ఒక్కడే!

ఆయన సంతానం ముగ్గురూ విదేశాల్లోనే వున్నారు. ఒకరు ఆస్ట్రేలియా, మరొకడు అమెరికాలో, మూడోవాడు ఇంగ్లండ్. భార్య పోయింది. కొడుకుల దగ్గరకు వెళ్లడు.

వెళ్లినా నెలరోజులుండి తిరిగి వచ్చేస్తాడు.

సాయంత్రం ఇద్దరు ముగ్గురు స్నేహితులతో నడకా, లేదా చదరంగం ఆడుతాడు. ఆయనకి షుగర్, బీపీ, రెండూ వున్నా గుండెజబ్బు మాత్రం లేదు. తన షుగర్ తానే చూసుకుని మందులు వేసుకుంటాడు.

ఆయన ఈరోజు ఎందుకు బయటకి వచ్చాడో ఆయనకే తెలియదు.

ఏమిటో తోచడంలేదు. ఈ మధ్య జ్ఞాపకశక్తి మంద గిస్తోంది. కంటి శుక్లాలు ఆపరేషన్ చేశారు. అయినా రాత్రివేళల కొంచెం చూపు తక్కువే.

ఏవేవో జ్ఞాపకాలు. చిన్నప్పటివీ, భార్యనీ, చని పోయిన స్నేహితులవీ.

కొడుకుల పోరు భరించలేక న్యూరోడాక్టరుని చూశాడు. ఆయన బ్రెయిన్ స్కానింగ్‌లాంటి అన్ని పరీక్షలు చేసి, "ఏమీలేదు, కాని జ్ఞాపకశక్తి పోతోంది. ఇది ఆల్జీ మర్స్ అనే మతిమరుపు వ్యాధి కావచ్చు. మీ అబ్బాయితో మాట్లాడతాను. డోంట్ వర్రీ! కాని ఎవరినైనా తోడు పెట్టుకోండి. మీ పేరూ, నెంబరు వివరాలు, ఫోన్ నెంబర్ లాంటివి, అడ్రస్ రాసి జేబులో పెట్టుకోండి," అని ఆల్జీమర్స్‌కి మందులు రాసిచ్చాడు.

"నిద్ర పట్టదు డాక్టర్!"

"సరే! నిద్రమందు లైట్ డోస్ వేసుకోండి," అని రాసి ఇచ్చాడు.

వాటివల్ల మత్తు వస్తోందికాని నిద్ర సరిగా పట్టడం లేదు. జ్ఞాపకశక్తి మాత్రం అలా తగ్గిపోతోంది. తగ్గిపోతూనే వుంది.

మనిషి బ్రెయిన్ మరొక కంప్యూటర్!

'నేనెందుకు వచ్చాను?' అనుకున్నాడు పరంధామయ్య. అసలు రాత్రి పదకొండు గంటల తర్వాత బయటకు వెళ్లకండి! అని కొడుకు అన్న మాటలు గుర్తుకు వచ్చాయి.

'అంటే ఎవరు? అతని పేరు?'

నాకు బుద్ధి మందగించింది. ఇది జబ్బే. అల్జీమర్స్ లాంటిదే ఏమో. సుడోకు అనే పజిల్ చేయమని ఒక వృద్ధ మిత్రుడు చెప్పాడు.

ఆయన రోడ్డు మీదకి ఎందుకు వచ్చాడో ఆయనకే తెలియని స్థితి. దానికి ఏదైనా కారణం కావచ్చు. రక్తంలో చక్కర ప్రమాణం తగ్గిపోయి కాని, నిద్ర మందులవల్ల కానీ, అయోమయం వచ్చి వుండవచ్చు.

రోడ్డు మధ్యగా నడవసాగాడు. 'సూపర్ మార్కెట్ ... దాని పేరు ఏమిటి? అక్కడికి వెళ్లి ఏదైనా కొని తినాలి,' అనుకున్నాడు.

అదే సమయంలో పెద్ద ఆరు చక్రాల ట్రక్ హఠాత్తుగా డివైడర్ అవతలి నుంచి, వూగుతూ మితి మీరిన వేగంగా ఇటు వైపు రాసాగింది.

కంగారుగా ఆయన ఎడంవైపు పరిగెత్తాడు.

హఠాత్తుగా టైరు పేలి ఆ ట్రక్ రోడ్డు ఇవతలివైపు వచ్చింది. దాన్ని కంట్రోల్ చేయలేక డ్రైవర్ అవస్థ పడు తున్నాడు.

పరంధామయ్యగారు వెనక్కి పరిగెత్తి ఇంకా ఎడమ వైపుకి ఆయాసపడుతూ పరుగెత్తసాగాడు.

*

ఆల్గోరిథమ్‌కి దూరాన ట్రక్ కనిపించింది. "రాంగ్ సైడ్‌లో సిక్స్ వీలర్ ట్రక్," అని అంది. స్పీడ్ 80కి.మీ. మూడు నిమిషాల్లో 'హెడ్ ఆన్ కొలిజన్' – 'ఢీ కొట్టడం ఖాయం,' అని లెక్క వేస్తోంది.

దాని కంప్యూటర్ మెదడు అనబడే హార్డ్ డిస్క్‌లో ముడు ఆప్షన్లు కనిపించసాగాయి. కారుకి ఎదురుగా ట్రక్. తప్పించకపోతే ఢీ! యజమాని మరణిస్తాడు 100% కుడి వైపు తిప్పితే డివైడర్. అవతలి నుంచి రెండు కార్లు వస్తున్నాయి. అటు వెళితే ఆ కార్లు ధ్వంసమై, వాటిలో మనుషులు కనీసం ఇద్దరు చనిపోతారు. యజమాని బతకవచ్చు. కాని 80% ఛాన్స్ మాత్రమే.

ఎడమ వైపే తిప్పి మట్టి నేల వైపు వెళితే...

దూరాన ట్రక్ పక్క నుంచి ఒక మనిషి ఆకారం పరుగెత్తుతోంది. సెన్సర్లు అతను వృద్ధుడు, వయస్సు 60 నుంచి 70 అంటున్నాయి. ఈ పక్క ఓల్డేజ్ హోమ్ నివాసి అయివుండచ్చు. వృద్ధుడు. అతని మరణం నష్టంలేదు. కారు అటు తిప్పితే ఆ ముసలాయన్ని ఢీ కొట్టాలి.

అతని మరణం 90%. కాని తన యజమాని (మాస్టర్) బతకడానికి 80% ఛాన్స్ కేవలం రిస్క్ 20% మాత్రమే. అది కూడా తగ్గుతోంది.

ఆ మనిషిని ఢీకొని, ముందుకు వెళ్లి ట్రక్ వచ్చే లోపల దాన్ని దాటి ఆగచ్చు.

సెకన్లు నిమిషాలలో నిర్ణయం తీసుకోవాలి. "మాస్టర్ స్లీపింగ్. అతని రక్షణ ముఖ్యం"

మోడ్ సి.

అర్జంట్! లెఫ్ట్‌కి తిరుగు! కారుని స్టీరింగ్‌ని ఆజ్ఞా పించింది ఆల్గోరిథమ్. అలారం మోగసాగింది. "వార్నింగ్! ఏక్సిడెంట్, ముందు మనిషి వున్నాడు!"

వెనుక సీట్లో రావ్ తృళ్లిపడి లేచాడు. అతనికి ఏమీ తెలియడం లేదు.

మరో నిముషంలో పుష్పక్ కారు పరంధామయ్యని కనీసం అరవై కిలోమీటర్ల వేగంతో ఢీకొట్టింది.

పరంధామయ్య ఎగిరి పక్కన వున్న కంకర రాళ్ల గుట్ట మీద పడ్డాడు.

ట్రక్ వూగుతూ వూగుతూ పుష్పక్ కుడి వైపున కొంత దూరం వెళ్లి ఆగింది.

పుష్పక్ కొంత దూరం వెళ్లి బ్రేక్ వేసి రోడ్డు పక్క మట్టిలో ఆగింది.

రావ్ ఎగిరి పడ్డాడు. ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకుని సీటుకి అతనికి మధ్య నిండిపోయాయి.

కారు అలారం మోగి మైక్‌లోంచి, "మాస్టర్! మాస్టర్! ఆర్ యూ ఓ.కే? ఏక్సిడెంట్! మనిషిని కొట్టాల్సి వచ్చింది! అతన్ని హాస్పిటల్‌కి తీసుకువెళ్లు, అది నీ డ్యూటీ చట్టప్రకారం."

రావ్, "ఐ యామ్ సేఫ్" అని అరిచాడు. అతికష్టం మీద బెల్ట్ తీసుకుని బయటపడటానికి ప్రయత్నం చేస్తున్నాడు. మరో పదినిముషాల్లో ట్రక్ దగ్గర, కారు దగ్గర, పరంధామయ్య దగ్గర జనాలు గుంపులుగా జేరి చోద్యం చూడసాగారు.

కొందరు తలుపుని బలవంతాన తీసి రావ్‌ని బయటకి తీయడానికి ప్రయత్నం చేశారు. కొందరు సెల్

ఫోన్‌లలో ఫోటోలు తీస్తున్నారు. మరో గంటకిగాని, ఏంబులెన్స్, పోలీసులు, జర్నలిస్టులు, టి.వి కెమెరాలు అక్కడికి రాలేదు. రావ్ ఎట్టకేలకి బయటకి వచ్చాడు.

తొలుత నిలబడి చుట్టూ జనం వంక చూశాడు.

కారు లైట్లు ఇంకా ఎర్రగా వెలిగి ఆరుతున్నాయి. 'ఏక్సిడెంట్! మోడ్ సి. మోడ్ సి' అని అరుస్తూ పుష్పక్ యాంత్రిక కారు మోగుతూనే వుంది.

జనం కొంతమంది కోపంగా రావ్‌ని తిడుతూ కొట్టబోతుంటే కొంతమంది ఆపసాగారు.

పరంధామయ్య 'స్పాట్ డెడ్'. అంటే అక్కడే చనిపోయాడు.

*

ఇది జరిగిన చాలా నెలల తర్వాత... సికింద్రాబాద్ సెషన్ కోర్టు జడ్జి మెహతా రాత్రల్లా తల పట్టుకుని ఆలోచిస్తునే వున్నాడు.

రేపు తీర్పు ఇవ్వాలి.

ఫ్యూచర్ విజన్ కంపెనీ వెర్సస్, స్టేట్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణా కేసులో జడ్జిమెంటు ఇవ్వాలి.

ఈ విషయం మీద మూడు కేసులు పడ్డాయి.

పుష్పక్ కారు ఢీకొని మరణించిన పరంధామయ్య కుమారులు, రావ్ మీద నష్టపరిహారం కోటి రూపాయలకి వేసిన దావా.

గవర్నమెంటు – డ్రైవర్ లేని కారు తయారుచేసిన ఫ్యూచర్ విజన్ కంపెనీ మీద వేసిన దావా. దాంట్లో మరొక ముద్దాయి రావు కూడా.

రావ్, ఫ్యూచర్ విజన్ మీద వేసిన దావా.

కేసులో వాదోపవాదాలు ఉత్కంఠభరితంగా సాగాయి.

రావ్ తరపున లాయర్ అతని తప్పేమీ లేదని, అది తయారుచేసిన కంపెనీ నష్టపరిహారం చెల్లించాలి అని వాదించింది.

ప్రభుత్వం ఫ్యూచర్ విజన్ కంపెనీ మీద నిర్లక్ష్యం, హత్య కేసులు, నష్టపరిహారం లాంటి అనేక కేసులు బనాయించింది.

పరంధామయ్య సంతానం, బతికున్నప్పుడు అతన్ని చూసినా, చూడకపోయినా అతన్ని చంపిన కారు యజమాని రావ్ కోటి రూపాయలు కట్టాలని వాదించారు.

కంపెనీ తరపు లాయర్ ట్రాలీ ఎఫెక్ట్ గురించి ఎంతో ఉపన్యసించాడు. ఒక అనూహ్యమైన పరిస్థితిలో కారు యజమానిని రక్షించడానికి తన ఆల్గోరిథమ్ ప్రోగ్రాం ప్రకారం పనిచేసిందనీ, అది ప్రోగ్రాం చేసిన యజమానే బాధ్యుడని అన్నాడు.

మామూలుగా కూడా ప్రమాదాలు జరుగుతాయి. డ్రైవర్ లేని కంప్యూటర్ ఆల్గోరిథమ్‌తో నడిచే కార్లు నిజానికి తక్కువ ప్రమాదాలని కలగజేస్తాయి. ఇది ఒక ఊహించని ప్రమాదం. మద్యం మత్తులో ఆయన బాధ్యతగా తను డ్రైవ్ చేయకుండా ప్రోగ్రాం చేశారు. మోడ్ సిలో యజమానిని రక్షించడం ప్రాముఖ్యం. అందుకనే అది అలా చేసింది. తప్పు ఏదైనా వుంటే అది ప్రోగ్రాం చేసిన వ్యక్తిది.

ట్రాలీ ప్రాబ్లం అంటే 1950లో జుడిత్ థామస్ అనే శాస్త్రజ్ఞుడు ప్రతిపాదించిన సిద్ధాంతం. ఇది నైతిక చర్చ. అప్పటి నుంచి నడుస్తోంది.

ఒక ట్రాలీ బ్రేకులు లేకుండా స్పీడుగా పట్టాలమీద వస్తూంటుంది. దానికి ఎదురుగా ఐదుగురు పనివాళ్లు చూడకుండా పని చేసుకుంటున్నారు.

నీ చేతిలో ట్రాక్ మార్చే లీవర్ వుంది. అవతలి ట్రాక్ మీద ఒక మనిషే పనిచేస్తున్నాడు.

ఏం చేస్తావ్? ట్రాక్ మార్చి ఒకడే చనిపోయేటట్లు చేస్తావా? మార్చకుండా ఐదుగురు చనిపోయేటట్లు చేస్తావా?

ఈ కార్లు తయారు చేసినప్పుడు, ఇదే సిద్ధాంతం ప్రాచుర్యంలోకి వచ్చింది. తక్కువ డ్యామేజీ జరిగేటట్లుగా తయారుచేస్తున్నాము.

మోరల్ మెషిన్ అనే సర్వేలో చాలామంది ఈ కార్లని కారులో వున్నవారి రక్షణకే ప్రాధాన్యత ఇచ్చేటట్లు చెయ్యమని చెప్పారు. ఎవరైనా అంతే.

ఏక్సిడెంట్! ఏక్సిడెంటే! అది అనుకోని సంఘటన. చాలా అరుదైనది.

ఆ క్షణంలో ఆ ముసలాయన అక్కడ వుండటం అతని తప్పే. ఒక మానవ డ్రైవర్ నడుపుతున్నా అలాగే చేసేవాడు. కాబట్టి కంపెనీది కానీ, 'ఆల్గోరిథమ్'ది కాని తప్పులేదు! ఇలా వాదనలు నడుస్తున్నాయి.

ఈ కేసు ప్రపంచం దృష్టినంతటినీ ఆకర్షిస్తోంది.

జడ్జి మోహతాకి తెల్లవారింతర్వాత కాని తీర్పు ఏం యివ్వాలో తోచలేదు.

చాలాసేపు అనేక పుస్తకాలు చదివి చదివి చివరికి రాశాడు.

"ప్రమాదం ప్రమాదమే. ఇది ఆటోమెటిక్ కారు చేసిన తప్పు కానీ, అది యజమానిని కాపాడడమనే ప్రోగ్రామ్‌లో వుంది."

యజమాని రావ్ తప్పు కాదు. ఆయన కారుని తనని రక్షించే ప్రోగ్రాంలో పెట్టారు. డ్రైవర్ లేని కారు చేసిన కంపెనీని నమ్మాడు.

పరంధామయ్య అనే వ్యక్తి ఆ సమయంలో రోడ్డు మధ్య వుండటం అతని మతిస్థిమితం లేకనో, లేక కావాలనో కావచ్చు. అది అతని తప్పు కూడా కాదు.

ట్రక్ డ్రైవర్ టైరు పేలడం అనూహ్యమైన ప్రమాదం. దానికి ఏం చేయలేం.

పరంధామయ్య గారి కుమారులు ఆయనని ఒంటరిగా వదిలి వెళ్లడం, విదేశాల్లో వుండటం, ఆయన ఆరోగ్య స్థితిని కాపాడుకోకపోవడం వారి తప్పు. పరంధామయ్యకి మతిమరుపు, ఆల్జీమర్స్ మరియు, షుగర్ వ్యాధి వున్నాయి కూడా. ఆ రిపోర్టులు... చూడటమైంది.

కాబట్టి కార్ల కంపెనీ, యజమాని రావ్ బాధ్యులు కారు.

వారి కుమారులకి పరిహారం మానవతాధోరణితో కంపెనీ ఇవ్వవలసిందే. అది వారి ఇష్టం.

ప్రభుత్వం డ్రైవర్ లేని కార్లని మరింత నియంత్రణ చేసేట్లు తయారుచేయాలి. ఎందుకంటే, వీటివల్ల ప్రమాదాలు తగ్గాయి. మద్యపానం చేసి నడిపే డ్రైవర్లు చేసే ఏక్సిడెంట్‌లు తగ్గాయి. అవి ట్రాఫిక్ నియమాలు పాటిస్తాయి. ఈ విషయం గణాంకాల ద్వారా నిరూపించబడింది.

అయితే వాటిని మన దేశ పరిస్థితుల కనుగుణంగా తయారు చేయాలి,

అంతే.

"అన్యాయం..." అరిచారు, పరంధామయ్యగారి పుత్రులు.

"ఘోరం..." అన్నారు పబ్లిక్ ప్రాసిక్యూటర్.

"న్యాయం గెలిచింది," అన్నాడు రావ్.

"మేం చేసింది తప్పు కాదని తేలింది. ఒక లక్ష పరిహారం, మావనత్వదృష్టితో... ఇస్తాం," అంది కంపెనీ.

"నో! నో! హైకోర్టుకి ఎపీల్ చేస్తాం," అన్నది ప్రభుత్వం.

"మేము కూడా..." అన్నారు పరంధామయ్య కుమారులు.

కేసు ఇంకా నడుస్తూనే వుంది. ❊



# 17 ఏళ్ల ఉక్కు సంకల్పం



## గాలి మాధవీలత

***ఎత్తైన పర్వతాలు, సూదుల్లా గుచ్చే చలి గాలులు... అత్యంత క్లిష్టమైన వాతావరణం. కానీ అవేమీ లెక్కచేయలేదు. ఉక్కు సంకల్పంతో బృందంతో కలిసి 17 ఏళ్లు అహో రాత్రాలు శ్రమించారు, చేపట్టిన ప్రాజెక్టును పూర్తిచేశారు... దానికి కన్సల్టెంట్‌గా వ్యవహరించిన గాలి మాధవీలత. కష్టతరమైన ఆ ప్రాజెక్టే చినాబ్... కశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో కలిపే ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెన. భారతీయ ఇంజినీరింగ్‌లోనే గొప్ప మైలురాయి. ఆ అద్భుత నిర్మాణం గురించిన అనుభవాలను ఆమె ఇలా పంచుకున్నారు.***

జమ్మూ-శ్రీనగర్ రైల్వే లైన్‌ను అనుసంధానించాలనేది 130 ఏళ్ల నాటి కల. ఎట్టకేలకు సాకారమైంది. భారతీయ రైల్వే 2004లో ఉధంపుర్-బారాముల్లాల్ని కలిపే రైలు మార్గంలో చినాబ్ పైన వంతెన నిర్మించాలనుకుంది. అలాంటి ప్రతిష్ఠాత్మక నిర్మాణంలో నేనూ భాగమవడం గర్వంగా ఉంది. ఈ వంతెన చినాబ్ నదికి 359 మీటర్ల ఎత్తులో ఉంది. అంటే, ఐఫిల్ టవర్ కన్నా 35 మీటర్లు ఎత్తు ఎక్కువ. అయితే ఈ వంతెన నిర్మాణం అంత తేలికగా సాధ్యం కాలేదు.

2005... ఆ స్థలాన్ని సర్వే చేయడానికి కొంత దూరం పడవలోనూ పర్వతాల దగ్గరకు కాలినడకనా వెళ్లాల్సి వచ్చింది. అక్కడికి చేరుకోవడమే దుస్సాధ్యం అనిపించింది. పైగా పాకిస్థాన్‌కి సమీపంలోని అత్యంత సున్నితమైన ప్రదేశమది. అప్పుడే అర్థమైంది. ఇది అనుకున్నంత సులభం కాదని. వీటికితోడు విదేశాల్లో ఈ ప్రాజెక్టు గురించి వివరించేందుకు వెళ్లినప్పుడు అసాధ్యం అనేవారంతా. కానీ సాధ్యం చేసి చూపించాం. అదీ పూర్తిగా ఇండియన్ టెక్నాలజీతోనే.

### *అడుగడుగునా సవాళ్లు...*

ఎత్తైన రెండు కొండలు. కింద నది. వాటి మధ్యలో వంతెన నిర్మించాలి. కొండల్ని చెక్కేటప్పుడు రాళ్ల రహస్యాలెన్నో బయటపడేవి. రాళ్ల మధ్య పెద్ద పెద్ద కుహరాలు కనిపించేవి. వాటిని సవరించకపోతే కొండ చరియలు విరిగిపడతాయి. సిమెంట్‌తో గ్రౌటింగ్ చేసి ఖాళీల్ని పూరించాం. రాళ్లు పడిపోకుండా ఊతంకోసం స్టీల్ యాంకర్లను అమర్చాం. ఆ రాళ్ల తీరు అర్థంగాక స్టీల్ యాంకర్ల పొడవూ అమరికా... మళ్లీ మళ్లీ లెక్కించాల్సి వచ్చేది. ఎప్పటికప్పుడు ప్లాన్ మార్చుకోవాల్సి వచ్చేది. దాంతో 'డిజైన్ యాజ్ యూ గో' పద్ధతినే అనుసరించాం. పైగా భూకంపాలు ఎక్కువగా వచ్చే ప్రాంతం. దాంతో పునాదుల్ని లోతుగా వేయాల్సి వచ్చింది. వంతెన పై భాగంలో గంటకు 260 కి.మీ. వేగంతో వీచే గాలులు... వాటినీ దృష్టిలో పెట్టుకుని 120 ఏళ్ల వరకూ ఎలాంటి సమస్యా రాకుండా నిర్మించాం.

## కుటుంబంతో కశ్మీర్‌కి...

మాది ప్రకాశంజిల్లా ఏడుగుండ్లపాడు. ఇంటర్ వరకూ ప్రభుత్వ స్కూలు, కాలేజీల్లోనే చదివా. ఇంజినీరింగ్ జేఎన్‌టీయూ కాకినాడలో చేశాక, వరంగల్ నిట్‌లో ఎంటెక్ చేశా. మద్రాస్ ఐఐటీలో పీహెచ్‌డీ చేసి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ)లో రాక్ మెకానిక్స్‌లో పోస్ట్ డాక్టొరల్ ఫెలోషిప్ చేశాను. గువాహటి ఐఐటీలో ఏడాదిపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేశా. ఆ తరవాత బెంగళూరు ఐఐఎస్‌సీలో చేరా. ప్రస్తుతం హెచ్‌ఏజీ ప్రొఫెసర్‌గా ఉన్నా. అక్కడే సెంటర్ ఫర్ సస్టెయినబుల్ టెక్నాలజీస్ విభాగానికి ఛైర్‌పర్సన్‌గా అనేక ప్రాజెక్టులకు నాయకత్వం వహించా. ఈ వంతెన నిర్మాణ బాధ్యతను నార్తర్న్ రైల్వే... ఆఫ్కాన్స్ సంస్థకు ఇచ్చింది. ఆ సంస్థకు జియో టెక్నికల్ కన్సల్టెంట్‌గా ఉండటంతో ప్రాజెక్టులో పనిచేసే అవకాశం వచ్చింది. రాక్ మెకానిక్స్‌లో ఉన్న అనుభవం వల్లే చినాబ్ ప్రాజెక్టు బాధ్యతల్నీ విజయవంతంగా నిర్వర్తించా. 2022లో నిర్మాణం పూర్తయ్యింది. దాదాపు 17 ఏళ్లు. ఆ తరవాత ట్రయల్ రన్‌లు నిర్వహించారు. ప్రతిష్ఠాత్మక ఈ ప్రాజెక్టు కోసం ఎన్నో త్యాగాలు చేశా. ఎప్పుడంటే అప్పుడు వెళ్లాల్సి వచ్చేది. నాకు మొదటిసారి 2006లో బాబు పుట్టాడు. అలాగే వదిలేసి వెళ్లేదాన్ని. ఈ ప్రయాణంలో మావారు హరిప్రసాద్‌రెడ్డి, పిల్లలు శౌర్య, అభిజ్ఞ ఎంతో సహకరించారు.

మొదట్లో అక్కడకు వెళ్లడానికి రోడ్డు మార్గం కూడా లేదు. జమ్మూ వరకూ వెళ్లి అక్కడి నుంచి కాట్రాకి, మరో వాహనంలో చినాబ్ దగ్గరకు వెళ్లాల్సి వచ్చేది. ప్రాజెక్టు ప్రారంభమయ్యాకే రోడ్డు వేశారు. కొండగాలి ఈడ్చి కొట్టేది. కొన్నిసార్లు వరసగా నాలుగైదు రోజులపాటు నిద్ర ఉండేది కాదు. అయితేనేం... వ్యూహాత్మక ప్రణాళికలతో ప్రారంభం నుంచి తుది వరకూ ప్రాజెక్టులో కీలకంగా ఉండటం ఆనందాన్ని మిగిల్చింది. నిర్మాణ సమయంలో ఎన్నోసార్లు ఆ బ్రిడ్జి మీదకు వెళ్లా. అంతెత్తులో చల్లగాలినీ ఆస్వాదించా. ఇప్పుడు ఆ వంతెన మీదుగా అందరిలానే నేనూ కుటుంబంతో కలిసి రైల్లో కశ్మీర్‌ను సందర్శించాలనుకుంటున్నా.




# మంత్రాల మూర్తి గారు

మా నాన్న పనిచేసేది చెల్లూరు షుగర్ ఫ్యాక్టరీలో. కాపురం ఆ వూరికి రెండు కిలో మీటర్ల దూరంలో వున్న పసలపూడిలో.

షిఫ్టులు చేసేటప్పుడు రాత్రి రెండు తర్వాత తన డొక్కు సైకిలెక్కి నడుస్తున్నంత నెమ్మదిగా తొక్కుకుంటా వూళ్లోకి దిగు తుంటే భుజమ్మీద పంచా,. చేతిలో రాగిచెంబూ పట్టు కుని పుంతరేవులో స్నానాని కెళ్తున్న మంత్రాల మూర్తిగారు దర్శనమిచ్చేవారు.



మా ప్రాయపు జ్ఞాపకాలు

ఆయన తనకి మా వూరి గుళ్లో రాజేశ్వరస్వామితో సమానమవ్వడం వల్ల మనసులోనే దణ్ణమెట్టుకునే మా నాన్న ఇంటికొచ్చేకా, విప్పిన చొక్కా చిలక్కొయ్యకి తగిలి స్తున్నప్పుడు, నిద్రమత్తులో వుండే మా అమ్మకి ఈవేళ రాజేశ్వరుడి దర్శనం ఇలాగయ్యిందంటా చెప్పేవాడు.





అలా ఒకసారిగాదు, రెండుసార్లుగాదు, చాలా సార్లు.

*

అలా స్నానానికెళ్లి ఆ తడి బట్టల్తోనే రాజేశ్వరస్వామి గుడి వెనకాలుండే వాళ్లింట్లోకొచ్చే మూర్తిగారు గదిలో కెళ్లిపోయి తలుపేసుకుని కొన్ని గంటలసేపు లోపలే వుండి పోయినా మనిషి చల్దిపొద్దు వేళ తర్వాత గది తలుపులు తెరుచుకుని బయటికొచ్చి తాళం వేసేసుకుని ఇంటి ముందు చూస్తే... జనం.

పసలపూడోళ్లతోపాటు చుట్టుపక్కలున్న రామచంద్రపురం, ద్రాక్షారామం, చెల్లూరు, సోమేశ్వరం మా వూరెనకున్న వెదురుపాక, నదురుబాదలాంటి వూళ్లనించొచ్చే జనాల్లో ఒకొక్కళ్ల రోగం కనుక్కుని మంత్రమేసి (మారేడు) పొడుంకాయలోంచి తీసిన విభూదిచ్చి పంపేస్తున్నారు.

ఇదంతా చూస్తున్న మా వూళ్లో ఆయుర్వేదం డాక్టరైన దండంగి సూరన్నకి పేషెంట్లు తగ్గిపోడంతో చాలా ఇదిగా వుంది. దాంతో కుర్రజనాన్ని, పెద్దోడైన కొవ్వూరి సీతమ్మిరెడ్డినీ పిల్చి, “ఆ గదిలోకెళ్లి ఏదో చేస్తున్నాడా మనిషి, అదేంటో కనుక్కోవాలి,” అంటా ఏదేదో మాటాడతా మంత్రాలమూర్తిగారి మీద చెడు ప్రచారం చెయ్యడం మొదలెట్టాడు.

ఆ సూరన్నలాగ మాటాడ్తావుంటే వూళ్లో కుర్రజనాలకి బాగా ఎక్కేసింది.

చెల్లూరు వంతెన మీద కూర్చున్న ఆ కుర్రగేంగులో మెయిన్ కుర్రోడయిన మల్లిడి వీరబాబు, “అసలా మూర్తిగారు ఆ గదిలోపలకెళ్లి గంటలకి గంటలు ఏం చేస్తున్నాడంట్రా?” అన్నాడు.

అదే విషయంమీద ఎవడికి తోచిందాడు మాటాడతా వుంటే మధ్యలోకొచ్చేసిన సీతమ్మిరెడ్డి, “తలుపు లేసుకుని ఏదో మాయ చేస్తున్నాడు,” అని మొదలెట్టి చాలా రెచ్చిపోతా మాటాడ్తున్నాడు.

ఆవేళ ఆళ్లు మాటాడుకున్న మాటల తర్వాత ఆ గదిలో ఏదో వుంది. మరయితే, ఏంటదీ అన్న సస్పెన్సు వాళ్లకేం తొయ్యకుండా చేస్తుంది.

*

వెలగల భామిరెడ్డిగారింటి పక్క సందులో వుండే మంద నారాయణరెడ్డికేదో జబ్బు చెయ్యడంతో కాకినాడ గవర్నమెంటాస్పిటలుకి తీసుకెళ్లేరు. నెలరోజుల తర్వాత లాభంలేదు తీసుకెళ్లి సొమ్మన్నారు డాక్టర్లు.

తీసుకొచ్చేసినా నారాయణరెడ్డిని ఇంటి ముందు గడ్డిలో వేస్తే, ఎప్పుడూ రానిది ఆ యింటికొచ్చిన మూర్తిగారు మంత్రం వేసి, ఆ మారేడుకాయలో విభూది కలిపిన నీళ్లు పట్టిస్తే లేచి కూర్చున్నాడా ముసిలి నారాయణరెడ్డి.

అదంతా చూసి చాలా పెద్ద ఎత్తులో షాకయిపోయిన కుర్రగేంగు, “ఆ మూర్తిగారు మామూలు మనిషి కాదు,” అన్నారు.

“మరయితే రాజేశ్వరస్వామి గుళ్లో దేవుడంటారా?” వెటకారంగా అన్నాడు సూరన్న.

“దేవుడో రాముడో ఆ కాకినాడ పెద్దాస్పిటల్లో డాక్టర్లు నయం చెయ్యలేని రోగాన్ని మూర్తిగారు నయం చేసేరంటే ఏమనుకోవాలి మరి?” అన్నాడు చంటిరెడ్డి బామ్మర్ది సోకురెడ్డి.

“ఏమన్నా అనుకోవచ్చు. అసలేవో మహిమలున్నాయా మూర్తిగార్లో,” అన్నాడు పద్దారెడ్డి.

“నన్నడిగితే ఆ తాళమేసుకునే గదిలో ఏదో ఉంది,” అన్నాడు ఆంజనేలురెడ్డి.

"ఏవో మాయలూ మంత్రాలూ జేసి జనాన్ని ఆటా డిస్తున్నాడుగానీ ఆ గదిలో ఏముందో పట్టుకోండ్రా అబ్బాయిలూ," అంటా ఆ సూరన్న డాక్టరు గొడవ చేస్తుంటే దేవుడి గుళ్లో కెళ్తున్నట్టెళ్లి వాళ్లింట్లోకి దూరిన కుర్రగేంగు లోపల ముసలావిడ లక్ష్మీనరసమాంబగార్ని మాయజేసి ఆ తలుపులు తెరుద్దామని చూస్తుంటే ఎప్పటి కప్పుడు ఏదో అడ్డు.

*

ఇదిలాగుండగా ఎప్పుడూ ఆ సూరన్న డాక్టరుతో జేరి గొడవచేసే ఆ సీతమ్మిరెడ్డికి చప్పి వేస్తే రామచంద్ర పురం గాంధీ డాక్టర్‌గారి హాస్పిటల్‌కి తీసుకెళ్లేరు.

తగ్గలేదు.

రాజమండ్రిలో పిలిప్స్ డాక్టరుగారి దగ్గరకి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండాపోయింది. దాంతో వెనక్కి తీసుకొచ్చేసినా సీతమ్మిరెడ్డిని, అతని వదినగారైన వరహాలమ్మ బలవంతం మీద మూర్తిగారి దగ్గరకి తీసుకెళ్తే సరిగ్గా పదిహేను రోజులంటే పదిహేను రోజుల్లో మంత్రా లేసి, చివర్లో విభూది నీళ్లు తాగిస్తే ఆ మనిషి జబ్బుని మాయం చేసేటప్పటికి, మామూలు మనిషైన సీతమ్మి మళ్లీ మూర్తిగారి గురించి మరి వెటకారంగా మాటాడితే ఒట్టు.

*

మూర్తిగారి మహిమలకి ఆశ్చర్యపోతున్న కుర్ర గేంగుకి ఆయన రోజూ తలుపులేసుకుని గంటలకి గంటల సేపుండిపోయే ఆ గదిలో ఏముందో తెల్సుకోవాలన్న పట్టుదల బాగా పెరిగిపోడంతో ఆ తెల్లవారుఝామప్పుడు ఆయన పుంతరేవులో కెళ్లిన టైములో దొంగల్లాగ ఆ గుడెనక ఇంట్లోకి జొరబడి ఆ గది తలుపులు తీసే ప్రయత్నాలు చేస్తుంటే, "ఎవరు నాయనా ఎందు కొచ్చేరూ," అంటా వచ్చేరా తల్లి లక్ష్మీనరసమాంబ.



పెద్దావిడకి దొరికిపోయి నా కుర్రోళ్లంతా ఎందు కొచ్చేరో చెప్పేసేరు.

"ఇంతమందికి ఇన్ని రకాల రోగాలు తగ్గిస్తున్న మూర్తిగారిలో ఏదో మహిమలున్నాయనీ అవన్నీ ఎప్పుడూ తాళవేసుండే ఆ గదిలో వున్నాయనీ మేం అనుకుంటా వచ్చేమండి," అంటుంటే నవ్వుతా చూసేరు నరసమాంబ గారు.

"మీరలాగ నవ్వేస్తున్నారుగానీ మామ్మగారండీ, ఆ మహిమలన్నీ ఆ గదిలో వున్నాయని మా అందరి డౌటూ నండి," అన్నాడు వీరబాబు.

మళ్లా నవ్వుతా వాళ్లందర్నీ కూర్చోబెట్టిన నరస మాంబగారు చెప్పడం మొదలెట్టేరు.

*

వాళ్ల రెండో అబ్బాయి అయిన ఈ మూర్తి పూర్తి పేరు పరిటాల లింగమూర్తి. హిందీ భాషలో ప్రావీణ్యం గల ఈ మూర్తికి కర్ణాటకా రాష్ట్రంలో వున్న బెలగాంలో ఉజ్జోగం వస్తే తల్లి ఇచ్చిన పచ్చళ్లూ బట్టలూ ఒక చిక్కంలో సర్దుకుని రాజమండ్రిలో ఎక్కిన ఆ పొగబండి రాత్రంతా వెళ్తానే మర్నాడు మధ్యాహ్నం ఒక స్టేషన్లో ఆగేటప్పటికి దిగేవాళ్లు దిగుతున్నారు. ఎక్కేవాళ్లు ఎక్కుతున్నారు. ఈలోగా స్టేషన్ని జేర్చి వున్న ఆ మర్రిచెట్టు కిందకి జనం మూగడం చూసేడు మూర్తి.

స్టేషన్ మేష్టర్ గారబ్బాయిని పాము కరిచిందంట. దాంతో, కదలాల్సిన రైలుబండి ఆగిపోయింది. కంపార్ట్ మెంట్లలోంచి దిగిపోయిన జనమంతా ఆ చెట్టు దగ్గరకి పరుగెడ్తున్నారు.

నురగలు గక్కుతున్న ఆ కుర్రోడ్ని అక్కడున్న చెట్టుకి కట్టేసేరు. మేష్టారు పాముల నర్సయ్య కోసం వెళ్లేరంట.

"నర్సయ్య ఎవరూ?" అన్నాడు లింగమూర్తి.

"పాముల నర్సయ్య. ఈ ఏరియాలో ఎవరికి పాము కరిచినా ఆ చెట్టుకి కట్టేసేకా వెళ్లి ఆ నర్సయ్యని తీసు కొస్తారు."

"వచ్చిన ఆ నర్సయ్యేం చేస్తాడు?"

"మంత్రమేసి బతికిస్తాడు."

"సరే అతనొచ్చేలోపు మనిషినా చెట్టుకి కట్టేయ్యడ మెందుకు?"

"అది ఆరోగ్యానికి సంబంధించిన మూలికల చెట్టవడంవల్ల పాము కరిచినా మనిషి ప్రాణానికే భయం వుండదు."

ప్రయాణీకుల్లో వున్న తెల్లదొర ఇదంతా విని, "నాన్సెన్స్ నేను నమ్మను," అంటా అరిచేడు ఇంగ్లీషులో.

ఇదేదో చందమామ కథలాగనిపించడంతో లింగ మూర్తి కూడా అలా మాటాడ్తున్న దొరకే ఓటేసేడు. ఇంతలో, పెద్ద పెద్ద బుగ్గ మీసాలూ, నుదుటి పొడుగాటి నామం, పంచెకట్టుతో వున్న నర్సయ్య పెద్ద పెద్ద అడుగు లేసుకుంటా వస్తుంటే దూరం దూరంగా జరిగేరంతా.

కూర్చుని ఆ నర్సయ్య మంత్రాలు చదూతా, మధ్యలో ఏదో పొడుం కలిపిన నీళ్లు తాగించేటప్పటికి, ఎగిరెగిరి పడ్తున్నాడా కుర్రోడు. నురగలు తగ్గడం ఆగిపో యింది.

కాసేపటికి స్పృహలోకొచ్చేడు. తన కొడుకు తనకి దక్కేడన్న ఆనందంలో వున్న స్టేషన్ మేస్టారు నర్సయ్య ముందు సాష్టాంగపడిపోయేరు. అంతసేపూ 'నాన్సెన్స్' అంటా ఆవేశపడ్డ తెల్లదొరగారు ఒంగి దణ్ణం పెట్టేడా పాముల నర్సయ్యకి.

ఇదంతా చూసిన లింగమూర్తి జరిగింది కలా నిజమా అనుకుంటా కదుల్తున్న రైలెక్కేడు.

*

మూర్తి బెలగాం వెళ్లాడేగాని పిల్లలకా హిందీ పాఠాలు చెప్పలేకపోతున్నాడు.

రెండు రోజుల తర్వాత ఒక నిర్ణయానికొచ్చినోళ్లా ఆ బెలగాం నించి బయలుదేరి ఆ నర్సయ్య దగ్గరకెళ్లి, ఒబ్బిడిగా అతని ముందు బాసిం పీటేసుకుని కూచోటంతో చాలా నచ్చేసేడు నర్సయ్యకి... కొన్నాళ్లు అతని దగ్గర చాలా నిష్ఠతో శిష్యరికం చేసేకా తిరిగి పసలపూడొచ్చేడు.

ఉత్తరమ్ముక్క కూడా రాయకుండా దిగిపోయినా కొడుకుని చూసి, 'ఏంటిది?' అంటే ఏ సమాధానం చెప్పలేదు.

పెళ్లిచూపులు ఏర్పాటుచేస్తే అమ్మాయిని చూసిన మూర్తి 'బావుంది' అన్నాడు.

ముహూర్తాలు పెట్టిస్తుంటే తల్లి దగ్గరకొచ్చిన మూర్తి, "పెళ్లికూతురు బావుంది... కానీ, నాకు చెల్లెల్లా అనిపించింది," అన్నాడు.

"ఏంటి నాయనా ఏం మాటాడ్తున్నావు?" అందా తల్లి.

"నేను జన్మంతా బ్రహ్మచారిగా వుండిపోతాను. వైద్యం నేర్చుకునొచ్చేను గదా... ప్రజల ప్రాణాలు కాపాడతాను," అంటున్నా కొడుకుకేసి అయోమయంగా చూసిందా తల్లి.

*

కోటిపల్లి తీర్థం. అర్ధరాత్రి 12 గంటలు. గ్రహణం పట్టే సమయం. మొలలోతు గోదావరి నీళ్లల్లో నిలబడ్డ మూర్తి కొన్ని గంటలసేపు ప్రార్థన చేసేకా తెల్లారే సమయానికి ఇంటికి బయల్దేరొచ్చేడు.

మెడలో తులసి, రుద్రాక్ష మాలలు, నుదిటి మీద విభూది రేఖలు, అంగవస్త్రం.

ఆయన గదిలో చేస్తున్నది ఎవరూ చూడకూడదు. ఆయన వస్తువులు ఎవరూ ముట్టుకోకూడదు. ఆడవారి చేతి వంట తినడం ఆపేసి స్వయంపాకం చేసుకోడం మొదలెట్టాడు.

లింగమూర్తి గురించి తెల్సిపోయిన జనం చూడ్డానికి రావడం మొదలెట్టేరు.

ఆయన నేర్చుకున్న వాటిలో పాము మంత్రం, చప్పి మంత్రం, బెణుకు మంత్రం, కామెర్లు మంత్రం, తేలు మంత్రం– ఇవి మనుషులకి సంబంధించినవి. మంత్రం వేసి మారేడుకాయలోంచి జాగ్రత్తగా తీసిన విభూది రోజూ నోట్లో వేసుకోమనేవారు.

తరువాత పశువులకి సంబంధించి చప్పి, నోటి పూత, దద్దుర్లులాంటివి. ఆ పశువుల నోట్లో కూడా విభూది వేసేవారు. ఆయన విభూది గురించి, మంత్రాల



గురించి ఊరూవాడా తెల్సిపోడంతో వచ్చే జనం పెరిగి పోతున్నారు. దాంతో లింగమూర్తి పేరు మంత్రాల మూర్తి కింద మారిపోయింది.

పోను పోను తనదంటూ ప్రత్యేకమైన ఇల్లూ అందులో ముఖ్యంగా మరో మనిషి రావడానికి ఎలాంటి అవకాశం లేని ఒక గదీ...

ఆ తల్లి లక్ష్మి నరసమాంబగారి ద్వారా అంతా విన్న ఆ కుర్రోళ్లు తాళమేసున్న ఆ గది గురించడిగేరు.

"అదా..." అంటా ఆవిడగారు చెప్పబోతుండగా, పుంతరేవుకి స్నానాకెళ్లినా మంత్రాల మూర్తిగారు లోపలికి రావడం చూసి చెల్లాచెదురైపోయేరు.

ఆ

నల్లమిల్లి సూర్నాణరెడ్డిగారి ఎత్తరుగుల ఇంటి సందులో వుండే దేగల ఆదిరెడ్డికి ఈమధ్యే పెళ్లయ్యింది. శోభనం రోజు రాత్రి కలలోకొచ్చిన తాచుపాము, 'రేపు నిన్ను కరుస్తాను,' అంది.

ఆ కలని అంతగా పట్టించుకోని ఆదిరెడ్డి ఆ సాయంత్రం పొలంలో వున్న సంపంగి చెట్టు పూలు కోస్తుంటే అక్కడున్నా పాము అతని ఎడంకాలి మీద కాటేసెల్లిపోయేకా గుర్తొచ్చింది రాత్రి కల.

ఆదిరెడ్డి కాళ్లూ చేతులూ గట్టిగా నొక్కిపెట్టి జపం చేస్తా రెండు వేపాకులూ, రెండు ఎండుమిరపకాయలూ ఇచ్చి తినమన్నారు మూర్తిగారు.

తింటున్న ఆదిరెడ్డి, "తియ్యగా ఇంత బాగున్నా యేంటీ?" అన్నాడు.

రావి ఆకుల కాడలు చెవుల్లో పెట్టుకుని మంత్రం చదవడం పూర్తయ్యేదాకా అలాగే వుంచమని విభూది కలిపిన నీళ్లు పట్టించేడు మూర్తిగారు.

అలా చేసిన కాసేపటికి నురగలు కక్కేసిన ఆదిరెడ్డి మామూలు మనిషైపోయేడు.

చుట్టూ మూగి ఇదంతా చూసిన జనం, "ఇది మంత్రంగాదు ఒక రకం వైద్యం," అన్నారు.

మొత్తానికి బతికినా దేగల ఆదిరెడ్డి కలలోకి మళ్లీ వచ్చిన పాము, "ఇప్పుడు బతికేనని సంబరపడిపోకు. మొత్తం ఏడుసార్లు కరుస్తాను. ఏడోసారి నువ్వయినా చావాలి. నేనైనా చావాలి," అంటా హెచ్చరించింది.

గుళ్లో వున్న మంత్రాల మూర్తిగారి దగ్గరకెళ్లి ఇదంతా చెపితే కళ్లు మూసుకున్న ఆ మూర్తి, "నీ కల, నీ పాము సంగతి నాకు తెలీదు... నా ప్రయత్నం నేను చేస్తాను. ఆ తర్వాత మన రాజేశ్వరుడి లీల," అని ఆ పాము కరిచిన ప్రతిసారీ ఆ ఆదిరెడ్డిని బతిస్తానే వున్నారా మూర్తిగారు.

ఆ

మూర్తి ఇంట్లో ఎవరూ లేని టైము చూసుకున్న సూరన్న డాక్టరు ఆ గది తాళం బద్దలుకొట్టి తెరిస్తే చాలా పెద్ద సాలిగ్రామం, దాని కింద రోజూ రోగులకిచ్చే విభూది కుప్ప కనిపించాయిగానీ, సాలిగ్రామం పీట అడుగు నున్న ఆ పాతకాలం నాటి వైద్యగ్రంథం అతని కళ్లకి కనపడ లేదు.

అలా చూస్తా ఉండిపోయినా దండంగి సూరన్నకి, "తను ఏకాంతంగా అర్చన చేసుకునే ఆ గది తలుపులు తెరిచేవా నాయనా?" అన్న మాటలు వినిపించడంతో తలతిప్పి చూసేడు...

లక్ష్మీ నరసమాంబగారు.

"అది ఎప్పుడో కొత్తూరునించి తొంభై ఏళ్ల నరసింహాచార్యులుగారు ఒక రాత్రిపూట చేరవేయించిన శ్రీచక్రం, సాలిగ్రామం. అర్చన రోజూ ఏకాంతంగా మూడు నాలుగు గంటలపాటు చెయ్యాలి. అందుకే తెల్లవారుఝామునే తలుపులు వేసేసుకుని చాలా ఏకాంతంతో చేస్తాడు తను," అనేటప్పటికి, 'ఇన్నాళ్లు ఎంత అపార్థం చేసుకున్నాను,' అనుకున్నాడు సూరన్న.

"వైద్యం చేస్తున్నట్టు కాకండా, మంత్రమేస్తున్నట్టు జనాలనెందుకు నమ్మిస్తున్నావు?"అని ఆ తల్లి ఎప్పుడో అడిగితే, "మన వైద్య రహస్యం బయట పెట్టకుండా చేస్తేనే ఫలిస్తది అని గురువు చెప్పిన మాట పాటిస్తున్నాను," అన్నాడా మంత్రాల మూర్తిగారు.

✻

చెల్లూరు సర్వారాయ షుగర్ ఫ్యాక్టరీ వెనకాలున్న డిస్టిలరీలో పనిచేసే మా నాన్న నైట్ షిఫ్ట్ టైము సాయంత్రం ఆరుగంటలనించి రాత్రి రెండుగంటల



దాకా. ఆవేళ రాత్రి డ్యూటీ చేసి చెల్లూరులో సైకిలెక్కి తన పద్ధతిలో అతి నెమ్మదిగా తొక్కుకుంటా పసలపూడి కాలవగట్టు దిగుతుంటే ఆ మంత్రాల మూర్తిగారు మా నాన్నని చూసి ఆశీర్వదిస్తున్నట్టు బంగారం రంగులో నవ్వేప్పటికి తొక్కుతున్న సైకిలు మీంచి దిగిపోయి ఆయనకి దణ్ణపెట్టుకున్నాడు.

ఇంటికొచ్చేకా తలుపులు తెరిచిన మా అమ్మతో, "ఆ రాజేశ్వరుడి దర్శనం మాగొప్పగా జరిగిందీవేళ," అన్నాడు.

నిద్రకళ్లతో వున్న మా అమ్మ సూరమ్మ, "ఏంటో?" అంది.

"కాలవగట్టు దిగుతుంటే నాకెదురొచ్చిన మూర్తిగారి కళ్లు దీపావళీ రోజు ప్రమిదల్లా వెలిగిపోయినియ్యి. ఎప్పుడూ లేంది నన్ను చూసి నవ్వేరు ఈవేళ."

"ఎప్పుడు కనిపించేరా మూర్తిగారు?"

"ఇప్పుడే సైకిలు మీద కాలవగట్టు దిగుతుంటే..."

"కనిపించగూడదే!"

"ఎందుకు కనిపించగూడదూ?"

"సాయంత్రం ఆయన చనిపోతే దీపాలవేళప్పుడు ఆ శవాన్ని స్మశానంలో పండించేరు," అని మా అమ్మ చెప్పగానే మాట పడిపోయిన మా నాన్న, ఐసుగెడ్డలాగ అలాగుండిపోయేడు.

మా అమ్మ చెప్పింది నిజమే...

29 సెప్టెంబర్ 1971 విజయదశమి, బుధవారం అమృత ఘడియల్లో ఆ పరిటాల లింగమూర్తిగారు శివైక్యం అయ్యేరు.



* జయంతి ప్రకాశశర్మ

# నాలుగో కోతి



ఈ మధ్య చంద్రమ్మ బొత్తిగా కనబడటం లేదు!

నిజానికి చంద్రమ్మ అసలు పేరు నాకు తెలియదు. ఎప్పుడో ... పదిహేనేళ్ల క్రితం మొదటిసారి చూశాను. అప్పట్లో చేతిలో పుస్తకాలతో స్కూలుకి వెళ్తుండేది. పాపం... కాళ్లకి చెప్పులు కూడా ఉండేవి కావు. బట్టలు బాగా మాసిపోయి, నలిగిపోయి ఉండేవి. పుస్తకాలు పెట్టుకోడానికి సంచి కూడా ఉండేదికాదు. ఓ భుజం మీద పుస్తకాలు దొంతరంగా పెట్టుకుని, అవి పడకుండా శ్రద్ధగా చేత్తో పట్టుకుని నడుచుకుంటూ నా ముందు నుంచే వెళ్లేది.

కాస్త చాయ తక్కువగా ఉన్నా. పెద్ద కళ్లు, గుండ్రటి మొహం, రెండు జడలతో. చాలా కళగా కనబడేది. పిల్లని చూస్తే బాగా పేద కుటుంబం అని తెలుస్తూనే ఉంది. స్కూలు ఉన్న రోజుల్లో ఉదయం స్కూలుకి వెళ్తూ. సాయంత్రం ఇంటికి వెళ్తూ నా వైపు బుర్ర తిప్పి, ఓ చేత్తో నమస్కారం పెట్టేది! అదే పరిచయం. అంతకంటే నాకా పిల్ల గురించి ఇంకేం తెలియదు!

ఆ పిల్ల పేరు తెలియకపోవడంతో 'చంద్రమ్మ' అని పేరు పెట్టుకున్నా. నిజానికి రోజూ కనబడే మనుషుల పేర్లు కూడా నాకు తెలియవు. నాదగ్గర నిలబడి వాళ్లు గట్టిగా మాట్లాడుతున్నప్పుడు వాళ్ల పేర్లు తెలిసేవి. మధ్య మధ్యలో నా పేరు కూడా వాళ్ల నోటంట వినబడేది. కాని వాళ్లల్లో నాకు నచ్చినవాళ్లు ఎవరూ కనబడలేదు. ఒకరి ద్దరు కనబడినా వాళ్లు మళ్లీ కనబడలేదు! చాలామంది పిల్లలు కూడా నా ముందు నుంచి వెళ్తుంటారు. కాని నా వైపు చూడనే చూడరు! బహుశా అందుకేనేమో...

వాళ్లందరిలో చంద్రమ్మ నాకు బాగా నచ్చింది... అంటే ఆ పిల్ల మొహం కళగా ఉందని నచ్చడం కాదు, ఆ మొహంలో ఉన్న అమాయకత్వం వల్ల కాబోలు! లేదా, చదువుపట్ల ఆ పిల్లకున్న శ్రద్ధ వల్ల కామోసు! అలా నాకు చంద్రమ్మ బాగా పరిచయం అయింది. ఇంతకీ... చంద్రమ్మకి నేనెవరో తెలుసోతెలియదో, నాకు తెలియదు. మామధ్య వంద ఏళ్లకు పైగా తేడా ఉంటుంది.. అయితే నేం... నాకు చంద్రమ్మ బాగా అలవాటైపోయింది!

అసలు నా గురించి చెప్పలేదు కదూ! నేను పుట్టి, బతికి, మరణించి చాలా కాలమైపోయింది! మిగతా అన్ని విషయాలు మాట ఎలా ఉన్నా, నా చిన్నప్పుడు మా అమ్మ, 'పది మందికి ఉపయోగపడే పనులు చేసి గతించిన వాడే కీర్తిశేషుడుగాని, చచ్చిన ప్రతివాడూ కీర్తిశేషుడు కాలేడు,' అంటుండేది. ఆ మాటలకు అర్థం నాకు అప్పట్లో బోధపడలేదుగాని, ఇప్పుడు బాగా అర్థం అయ్యాయి.

తమాషా ఏమిటంటే, నా పేరు వినబడుతున్నా, పేరుకి ముందు ఆ కీ.శే. అక్షరాలు అసలు వినబడవు, కనబడవు. అంటే ఇంకా నేను సజీవుడనే అనిపిస్తుంది. దానికితోడు నా పేరు ముద్రణలో కూడా పేరుకి ముందు ఆ మాటగాని, ఆ పొడి అక్షరాలుగాని కనబడవు. వాటికి బదులు మరో రెండు మాటలు... జాతిపిత, మహాత్మ అనే మాటలు కనిపిస్తాయి, వినిపిస్తాయి. అలాంటివి నాకు ససేమిరా ఇష్టం ఉండవని చెప్తున్నా, నా మాటలు ఎవరికి వినబడవు కదా! వినబడినా పట్టించుకోరు!

నిజానికి చిన్నప్పుడు నేను కొంచెం అల్లరిచిల్లరగా తిరిగాను. కానీ తర్వాత రోజుల్లో నా చుట్టూ ఉన్న సమాజం నుంచి నైతిక విలువలు గురించి తెలుసు కున్నాను. నేను చదివిన పుస్తకాల నుంచి యావత్తు ప్రపంచాన్ని చూశాను. వేసిన ప్రతి అడుగుతో అనుభవ పాఠాలను నేర్చుకున్నాను. ఎందరో మహానుభావుల గురించి తెలుసుకున్నాను. వారి సాంగత్యంతో అడుగులు వేశాను? అంతేగానీ, నేనేదో గొప్ప ఘనకార్యం చేశానని అనుకోలేదు... ఇప్పుడు కూడా అనుకోవడం లేదు!

వాడెవడో ఇంగ్లీషువాడు మనల్ని పాలించడం నచ్చ లేదు. వాడిని వాళ్ల దేశం తరిమేయాలని చాలామంది ముందుకు నడిచారు. ఆ విషయాలు నాకు అవగాహన లోకి వచ్చిన తర్వాత నేను కూడా వాళ్లతో కలిసి నడిచాను. తర్వాత కాలంలో నాకు మంచి అనిపించింది చేశాను. అందరికి ఉపయోగపడాలనీ కొన్ని పనులు చేశాను. అందరి ఆత్మగౌరవం నిలబెట్టాలని ముందుకు నడిచాను.

సరే, ఆ సంగతులు అలా ఉంచితే... నా ఎత్తు మహా అయితే ఐదు అడుగులకు అటుఇటుగా ఉండేవాడ్ని. ఇప్పుడు మాత్రం ఆరు అడుగులు ఉంటాను. ఓ ఏభై సంవత్సరాల కిందట అనుకుంటా... ఆ ఊర్లో ఓ నాలుగు రోడ్ల కూడలి మధ్యలో, ఓ ఎనిమిదడుగుల సిమెంటు దిమ్మె మీద నిలబెట్టారు నన్ను. అప్పటికే వయసుతోపాటు చేతికి



*విజయనగరంలో పుట్టి, పెరిగిన జయంతి ప్రకాశశర్మ కాలేజీ రోజుల్నించే అడపాదడపా కథలు వ్రాసేవారు. వందకు పైగా కథలు రాసారు. ఎడారి పరుగు', 'అయ్య కోనేరుగట్టు కథలు' కథాసంపుటాలు ప్రచురించారు. మరొకటి త్వరలో రాబోతోంది. కొన్ని కథలు ఇంగ్లీషు, హిందీ, కన్నడ, ఒరియా భాషల్లోకి అనువదించబడ్డాయి. ప్రస్తుతం కథామంజరి అంతర్జాల మాసపత్రికకు సంపాదకుడుగా ఉన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేసి, పదవీ విరమణ అనంతరం వైజాగ్‌లో నివాసం ఉంటున్నారు.*

కర్ర, కళ్లకి జోడూ వచ్చేశాయి. నా చుట్టూ వందగజాల జాగాలో వృత్తాకారంలో చిన్న పార్కు కూడా వెలిసింది. అందులో ఐదారు చిన్న బెంచీలు... అక్కడక్కడ మొక్కలు ఉండేవి.

అశోక వృక్షాలు వేసినప్పుడు అవి నా కంటే తక్కువ ఎత్తులో ఉండేవి. నాలుగు రోడ్లూ, నాకు బాగా కనబడేవి. మధ్యలో ఓ దీపస్తంభం... దానికో సౌండ్ బాక్స్ కూడా ఉండేది. అందులో నుంచి రేడియో కార్యక్రమాలు విన బడేవి. నాకు మంచి కాలక్షేపంగా ఉండేది. ఉదయం, సాయంత్రం మూడేసి గంటలు రేడియో ప్రసారాలు వినిపించేవి. అందులో వచ్చే వార్తల ద్వారా దేశంలో ఏం జరుగుతుందో తెలిసేది. సాయంత్రాలు జనాలు వచ్చి ఆ బెంచీలమీద కూర్చుని యోగక్షేమాలు మాట్లాడుకునే వారు. కాలక్రమేణా ఆ సెంటర్‌కి నా పేరు వచ్చింది.

రాను రాను నాకు కనబడే ప్రాంతం అంతా ఎదిగి పోయింది. చిన్న చిన్న ఇళ్లు, షాపులు పెరిగి, నాలుగైదు అంతస్థుల భవనాలుగా మారాయి. నాలుగువైపులా ఉన్న రోడ్లు వెడల్పు బాగా పెరిగాయి.

ఆ మార్పులతోపాటు నా చుట్టూ ఉన్న అశోక వృక్షాలు కూడా ఆకాశానికి చేతులు చాస్తూ ఆ పార్కుకి పెట్టని గోడల్లా ఉన్నాయి. రేడియో బాక్స్ మూత పడిపో యింది. పెద్దవాళ్లు ఎవరూ రావడంలేదు. బదులుగా ఎవరెవరో వచ్చి ఏవేవో పనులు చేస్తున్నారు. సిగరెట్ పీకలు, ఖాళీసీసాలు ఎక్కువైపోయాయి.

స్కూలు నుంచి ఇంటికి వెళ్తూ చంద్రమ్మ ఓ కుర్రాడిని వెంట తీసుకు వచ్చింది. మొదటిసారి చూశాను వాడ్ని! చంద్రమ్మకంటే కొంచెం పెద్దవాడిగానే కన పడ్డాడు.. గెడ్డాలు, మీసాలు వచ్చాయి. చంద్రమ్మలాగే చామనఛాయగానే ఉన్నాడు, కాని వాడి మొహంలో కళ లేదు. వాడి చూపులు కూడా మామూలుగాలేవు! కళ్లు మత్తుగా ఉన్నాయి. వాడ్ని చూడగానే మంచి అభిప్రాయం కలగలేదు. వెరసి వాడు నాకు నచ్చలేదు! అశోక వృక్షాల్ని దాటి ఇద్దరూ లోపలకి వచ్చి, బెంచి మీద కూచున్నారు. చంద్రమ్మ నన్ను చూడలేదు. నమస్కారం కూడా పెట్ట లేదు. పుస్తకాలు పక్కన పెట్టి ఆ కుర్రాడి దగ్గరగా కూర్చుంది. కాసేపు ఏవో కబుర్లు చెప్పుకుని వెళ్లి పోయారు. ఆ మర్నాడు ఇద్దరూ అలా రోడ్డుమీద మాట్లాడుకుంటూ వెళ్లిపోవడం చూశాను. మరో రెండు రోజులు అలా రోడ్డు మీద కబుర్లు చెప్పుకుపోయే వాళ్లు. ఆ రోజు మళ్లీ లోపలకి వచ్చి కూర్చున్నారు. వాడు జేబులో నుంచి చాక్లెట్లు తీసి చంద్రమ్మకి ఇచ్చాడు. వాటిని చంద్రమ్మ ఎప్పుడూ చూసినట్టు లేదు. గమ్మున తీసుకుని ఒకటి నోట్లో వేసుకుంది. వాడు నెమ్మదిగా దగ్గరగా జరిగి ఆమె భుజం మీద చేతులు వేశాడు. చంద్రమ్మ సిగ్గు పడుతూ తలదించుకుని వాడి చెయ్యిని పక్కకు తోసింది.

"నువ్వంటే నాకు సాన ఇష్టం.. నీకు నేనంటే..." అంటూ చూశాడు. ఆ పిల్లని ఏదో పేరు పెట్టి పిలిచాడు కానీ, నాకు అర్థం కాలేదు. చంద్రమ్మ తల దించుకుని చాక్లెట్ చప్పరిస్తూ ఏం మాట్లాడలేదు. వాడు చంద్రమ్మ తల పైకెత్తుతూ, "సిగ్గు పడుతున్నావా... ఇప్పుడు కూడా సానా బావున్నావు," అంటూ తన మొహాన్ని దగ్గరగా పెట్ట బోయాడు. చంద్రమ్మ ఒక్కసారిగా భయపడినట్టుంది.. వాడి చేతుల్ని పక్కన తోసి, దూరంగా జరిగింది. ఓ పది నిమిషాలు ఏవేవో మాట్లాడుకుని వెళ్లిపోయారు.

మరో రెండు రోజులు తర్వాత... బాగా చీకటిపడిన తర్వాత ఇద్దరూ వచ్చారు. ఆ సమయంలో లోపల చిమ్మ చీకటిగా ఉంటుంది, ఏం కనబడదు. చంద్రమ్మ చేతిలో ఎప్పుడూ ఉండే పుస్తకాలు ఉన్నట్టుగా లేవు. అక్కడ బెంచీ మీద ఇద్దరు పక్కపక్కనే కూర్చున్నారు.

"మనం పెల్లి సెసుకుందాం..." అన్నాడు వాడు.

"సీ... పాడు," అంది చంద్రమ్మ.

"ఏం.. నాను నచ్చనేదా?" భుజం మీద చెయ్యివేసి అడిగాడు.

"అదికాదు... ఇంకా సదువుకోవాలి."

"సదువుకు పెల్లి ఏం అడ్డం వొస్తుంది?ః"

"అది కాదు..."

"నాను ఏదో పని సేసి డబ్బులు సంపాదిస్తాగా! నిన్ను పువ్వుల్లో పెట్టి సూసుకుంటా."

చంద్రమ్మ ఏం మాట్లాడలేదు. అక్కడేం జరుగు తున్నాదో నాకేం కనబడడంలేదు.

"వద్దు... వద్దు..."

"పర్నేదు... పర్నేదు..." అలా కొన్ని గుసగుసలే కాసేపు వినబడ్డాయి. తర్వాత అవీ వినబడలేదు.

నా మనసు ఏదో కీడు శంకించింది. ఏంచెయ్యాలో తోచలేదు. చంద్రమ్మకి సహాయం చేద్దామన్నా నిలువెత్తు ఎత్తులో శిథిలమై ఉండిపోయాను! ఆ తర్వాత రెండు మూడు రోజులకోసారి వాళ్లిద్దరూ రావడం, గుసగుసలు కాసేపు వినబడటం, తర్వాత అవీ వినబడకపోవడం...

ఓరోజు వాళ్లిద్దరూ ఉండగానే మరో ఇద్దరు కుర్రాళ్లు వచ్చారు. అందరి మాటలూ మత్తుగా వినిపించాయి. చంద్రమ్మ అరుపులు, ఏడుపు, వాళ్ల నవ్వులు... అర్ధరాత్రి వరకూ వినబడుతూనే ఉన్నాయి! గట్టిగా కేకలు వేద్దామనుకున్నాను. నోరు పెగలలేదు! చేతిలో ఉన్న కర్రతో వాళ్లని కొడదామనుకున్నాను. చెయ్యి లేవలేదు సరికదా... కర్ర కూడా లేదు! అక్కడ ఏం జరుగుతుందో చూడడానికి కళ్లజోడు కూడా లేదు! నా ఎదురుగా అఘాయిత్యం జరుగుతుంటే, ఏం చేయలేని అసమర్థతను చూసి మళ్లీ చావాలనిపించింది!

కాని ఎలా?

మూడు కోతులు జ్ఞాపకం వచ్చాయి. గట్టిగా నిట్టూరుస్తూ ఉండిపోయాను.

ఆరోజు రాత్రి తర్వాత మళ్లీ చంద్రమ్మ నాకు కనబడలేదు.

*

నాలుగైదు సంవత్సరాలు గడిచిపోయాయి. చంద్రమ్మ గురించి పూర్తిగా మర్చిపోయాను. నా చుట్టూ ఉన్న ప్రపంచం చాలా మారిపోయింది. నేను కూడా శిథిలావస్థకి చేరిపోయాను. ఈమధ్య ఎవరూ నన్ను పెద్దగా తలుస్తున్నట్టు కనబడటంలేదు. పట్టించుకోవడం కూడా లేదు. ఓ పదేళ్ల క్రితం వరకూ నా పుట్టినరోజుకి నన్ను ముస్తాబు చేసేవారు. నా దగ్గరకు వచ్చి పాటలు పాడేవారు. నాకు నమస్కారం చేసి, ఉపన్యాసాలు దంచి వెళ్లేవారు. ఇప్పుడు అలాంటివేవి లేవు! రోజులు చాలా బరువుగా సాగుతున్నట్టు అనిపిస్తున్నాయి

అదిగో... సరిగ్గా అప్పుడే సమస్య ఎదురైంది.

ఓ రోజు... ఊరేగింపులా జనం పార్కులోకి వచ్చారు. నిచ్చెన వేసుకుని కేరింతలు వేసుకుంటూ, ఓ ఇద్దరు నా పైకి ఎక్కి, బిందెడు పాలు నా తలమీద పోశారు. ఉక్కిరిబిక్కిరి అయిపోయాను. తర్వాత ఓ పెద్దాయన, నా పక్కన చిన్న చోటు చేసుకుని నిలబడి, గట్టిగా ఏదో మాట్లాడాడు. అందరూ చప్పట్లు కొట్టారు! తర్వాత అందరూ మిఠాయిలు పంచుకుని వెళ్లిపోయారు.

నన్ను పాలతో ఎందుకు స్నానం చేయించారో నాకర్థం కాలేదు. ఒళ్లంతా జిడ్డు జిడ్డుగా... చిరాగ్గా ఉంది. వర్షం పడితే బావుండనిపించింది.

మర్నాడు మరో కొంతమంది వచ్చారు. వాళ్లందరూ చాలా కోపంగా ఉన్నట్టనిపించింది! ఆ జనంలో నుంచి ఓ ముగ్గురు పైకి ఎక్కి, నా పక్కన చోటు చేసుకుని నిలబడి, మైకు పుచ్చుకుని ఏవేవో మాట్లాడారు. వాళ్ల మాటల్లో పరుష పదాలు, అశ్లీల మాటలు కూడా విరివిగా దొర్లాయి. ఆ మాటలు అవగానే ఓ పెద్ద బకెట్ నీళ్లలో పాకెట్ పాలు కలిపి, నాకు స్నానం చేయించారు! తర్వాత కూడా మరో ఇద్దరు, కింద నిలబడే గట్టిగా మాట్లాడి, ఎవరికో హెచ్చరికలు కూడా చేశారు. ఓ పావుగంట హడావిడి చేసి, తర్వాత పెద్దగా అరుస్తూ, ఈలలు వేసుకుంటూ అందరూ వెళ్లిపోయారు. అది మొదలు... రోజుకో రెండ్రోజులకో ఓసారి నాకీ క్షీరాభిషేకం తప్పడం లేదు. ఆ తర్వాత నాకు వొళ్లంతా జిడ్డు జిడ్డుగా ఉండేది. చిరాకేసేది. దానికి తోడు, ప్రతిసారి అలా ఆ పాలు నేలపాలు అవుతుంటే బాధ వేసేది!

వాళ్లందరి మీద చెడ్డ కోపం వచ్చేది! కాని ఏం చేయగలను?

ఈ ప్రహసనం మొదలైన కొన్ని రోజుల తర్వాత, మళ్లీ చంద్రమ్మ కనబడింది. ఓరోజు చంటిపిల్లాడ్ని ఎత్తుకుని, మరో చిన్నపిల్లని వెంట నడిపించుకుంటూ వచ్చింది. చింపిరి జుట్టు, చిరిగిపోయిన బట్టలు... స్నానం చేసి చాలా కాలమయినట్టుంది. మొహంలో ఆనాటి కళలేదు. చంద్రమ్మని చూస్తూనే పరిస్థితి పూర్తిగా అర్థమయిపోయింది! నాకేమిటి, ఎవరికైనా ఆమెను చూస్తే ఇట్టే అర్థం అయిపోతుంది.

నా కాళ్ల దగ్గర ఓ మెట్టు ఉంది. ఆ మెట్టు మీదే కొద్దిగా జాగా చేసుకుని, పిల్లలతోపాటు కూర్చుంది. చేతిలో ఓ గిన్నె ఉంది. ఆమె అలా ఎందుకు కూర్చుందో అర్థం కాలేదు. ఇంతలో ఊరేగింపుగా జనం వచ్చారు. చంద్రమ్మని అక్కడనుంచి వెళ్లిపొమ్మన్నారు. కానీ.. చంద్రమ్మ బుర్ర అడ్డంగా ఊపుతూ, అక్కడ నుంచి కదల్లేదు. వాళ్ల పనికి చంద్రమ్మ, పిల్లలు అడ్డం అనిపించ లేదేమో. వాళ్లు వాళ్ల పనిలో నిమగ్నమైపోయారు. నన్ను పాల స్నానం చేయిస్తున్నప్పుడు, గట్టు మూలాల నుంచి ఆ పాలు కిందకు జారుతున్నప్పుడు, కింద మెట్టు దగ్గర కూర్చుని జాగ్రత్తగా ఆ గిన్నెలోకి పట్టింది! గబగబ ఆ పాలని ఆ పిల్లలకి పట్టింది. మళ్లీ పట్టడానికి ప్రయత్నం చేసింది. కాని, అప్పటికే నా స్నానం అయిపోయింది..

వెళ్లిపోతున్న జనంవైపు కోపంగా చూసింది. చంద్రమ్మని ఎవరూ పట్టించుకోలేదు. ఒకరిద్దరు చూసినా, పట్టించుకున్న దాఖలాలు కనబడలేదు.

ఆ రోజు నాకు కొంత సంతోషం కలిగిందనే చెప్పాలి.

ఆ తర్వాత నుండి చంద్రమ్మ నా దగ్గరకి రోజూ వచ్చేది. ఒక్కొక్క రోజు నాకు స్నానం చేయించడానికి ఎవరూ వచ్చేవారు కాదు. మిట్ట మధ్యాహ్నం వరకు చూసి, చూసి ఎవరినో తిట్టుకుంటూ ఆ పిల్లల్ని పట్టుకుని ఎక్కడికో వెళ్లిపోయేది.

నాలుగైదు సంవత్సరాలు గడిచాయి.

వచ్చిన మార్పు అల్లా... ఇప్పుడు నా దగ్గరకు ఎవరూ రావడంలేదు. ఎవరైనా వచ్చి కూర్చున్నా ఎవరీ ముసలాయన అనుకుంటూ, వాళ్ల వ్యవహారాలలో పడిపో తున్నారు. మునపటిలా ఉపన్యాసాలు లేవు, పాలస్నానాలు కూడా ఉండటం లేదు. ఆ ఊర్లో నాలాగే మరి కొంతమంది వెలిశారట. మీటింగులు, పాలస్నానాలు అక్కడికి మారాయి. ఈ విషయం అప్పుడప్పుడూ ఎవరో ముసలివాళ్లు, వచ్చి మాట్లాడుకుంటుంటే విన్నాను. నా జిడ్డు సమస్య అలా తీరిందని సంతోషపడ్డాను కూడా..

క్రమేపీ చంద్రమ్మ కూడా నా దగ్గరకు రావడం తగ్గిపోయింది. అవును... ఇప్పుడు నా దగ్గరకు వచ్చి ప్రయోజనం ఏముంది? నా కళ్లజోడు కూడా విరిగిపోయి పడిపోయింది.

నా చేతికర్ర కూడా ఎవడో పట్టుకుపోయాడు. అక్కడక్కడ నా వంటిమీద దెబ్బలు కూడా ఉన్నాయి.

ఆ రోజు నా పుట్టినరోజనుకుంటా... ఓ పెద్దాయన వచ్చి నా ఎదురుగా నిలబడ్డాడు. నాకు దణ్ణం పెడుతూ...

"మహాత్మా... దేశం అంతా సర్వనాశనం అయిపో యింది. మేం ఏం చేయలేకపోతున్నాం. నువ్వు మళ్లీ పుట్టాలి," అంటూ పావుగంట ఏవేవో చెప్పాడు.

చివరికి కళ్లల్లో నీళ్లు పెట్టుకుని నావైపు దీనంగా చూస్తూ నిల్చుండిపోయాడు.

నాకు నవ్వొచ్చింది.

"పిచ్చివాడా నేనొచ్చి ఏం చేయగలను? ఎప్పుడో సుబోధ్ గుప్తాగారు సృష్టించిన మూడు కోతులు, వాటి మీద నా సందేశాలు ఉండేవి! ఇప్పుడు అవేం మీకు గుర్తు ఉండవులే. అయితే రోజులు మారిన తర్వాత, ఇప్పుడు వాటి మీద నాకే సందేహాలు చాలా వచ్చేశాయి. అవి ఏమిటంటే...

"ఓ కోతి చెవులు మూసుకుంది. కాని అది మాట్లాడగలదు, చూడగలదు! రెండో కోతి కళ్లు మూసు కుంది. కాని వినగలదు, మాట్లాడగలదు! మూడో కోతీ అంతే. నోరు మూసుకుందిగాని చూడగలదు, వినగలదు. వెరసి అవేం చేయడంలేదు, చేయలేవు! నేనూ అంతే!

"అధవా మళ్లీ నేనొచ్చినా... నాలుగో కోతిగా నేనూ అన్నీ మూసుకుని కూర్చోవాలి? ఒకవేళ నేను ఆ పని చేయకపోతే, ఆ మూడు కోతులూ నాచేత బలవంతంగా ఆ పని చేయిస్తాయి! అర్థమయిందా? అయినా నీ చేతిలో ఉన్న పని నువ్వు చేయకుండా, నన్ను రమ్మంటావేమిటి!" అనుకోకుండా చివరి మాట చాలా సీరియస్‌గా అన్నాను.

నా మాటలు వినబడ్డాయో... లేవో... తెలియదు గాని, ఆయన తల ఆడిస్తూ ఎడమ చెయ్యి చూపుడువేలు ఓసారి చూసుకున్నాడు. దానిమీద నల్లటి ఇంకు మచ్చ ఉందిగాని, వేలుకి చలనం లేదు. ఆ వేలు అమ్ముడు పోయిన విషయం గుర్తుకొచ్చిందనుకుంటా... వడివడిగా అడుగులు వేసుకుంటూ వెళ్లిపోయాడు!

www.techinsuranceinc.com

# TIA
## TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

**HEALTH INSURANCE FOR CORPORATIONS**

**VISITORS INSURANCE**

**BUSINESS INSURANCE**

**COMMERCIAL PROPERTY INSURANCE**

# PROTECT THE THINGS THAT MATTER MOST!


**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com





(512) 917-8686
Fax:1-512-829-3488
murali@techinsuranceinc.com

Contact Us: 10000 Gattis School Rd Unit 250,
Round Rock ,TX,78664

# Glimpses of My Village



Amar Veluri

### *Echoes of Tradition*

Lush green paddy fields lay blanketed in mist as a faint drizzle swept through the landscape. Monsoon clouds surged across the sky, gradually dispersing after a heavy downpour. A chain of lights snaked through narrow pathways under the shadows of mango groves beside the paddy fields, approaching a massive boulder with a shallow cave housing an idol of a tribal goddess, the one born from the beliefs, stories and imagination of the natives, and given a physical shape—worshipped, feared, respected and celebrated.

As the lights advance, their bearers emerge; women of all ages, balancing earthen pots adorned with neem leaves, turmeric, and vermilion upon their heads. Vibrant silk sarees ripple with each step, their gold and glass bangles jingling, while silver anklets (decorated with tiny metallic bells) chime in rhythmic harmony as they carefully navigate the narrow paths between the paddy fields.



*A silhouette of palm trees*



*A busy morning in the paddy fields*

Leading them is a fierce, potbellied man, his body drenched in turmeric and vermilion, his ferocious gaze alive with intensity. A long whip cracks in his hands, punctuating the air as he dances to the thunderous drums reverberating across the village. Behind him, garlanded goats and sheep, draped in neem leaves, are dragged toward the boulder, soon to become sacrificial offerings to the tribal goddess.

### *Whispers of Dawn*

On a winter morning, nine majestic palm trees (one of the signature views of the village) stand united against a distant mountain, their silhouettes etched against the first rays of sunlight piercing through the mist. A soft golden glow filters through the haze, as dust rises from herds of cows and buffaloes, their warm breath billowing into the air like fire-breathing dragons. Village boys dart across the fields, racing to collect droppings before they touch the ground.



*A Palash tree in bloom*



*A toddy wine picker*

Nearby, elderly villagers, wrapped in thick cape blankets, sit gathered by a crackling campfire, smoke curling from their chuttas (homemade cigars). Their voices rise and fall, their stories drenched in wisdom passed down through generations. Crowing roosters awaken the rest of the village, their echos merging with the distant hum of morning activity.

Across the dew-laden fields, tiny droplets cling to blades of grass, glistening like scattered jewels, silent witnesses to generations who found solace within this land.

## *The Eternal Communion of Fire and Fellowship*

On a spring afternoon, the outskirts of the village shimmered with the fiery brilliance of Palash trees, their beak-shaped, reddish-orange flowers ablaze in the sunlight. In a small clearing by the toddy palm trees, villagers gathered, savoring fresh palm wine poured into funnels made from native Palash leaves. The toddy pickers, their hands hardened by years of labor, tipped earthen pots, releasing the most cherished drink, collected straight from the palm sap.

As the sun dipped lower, the pickers settled down, watching in quiet amusement as their guests surrendered to the ritual of shared memories. Voices rose and fell in heated debates, weaving through politics, real estate, cricket, movies, affairs, and philosophy; sometimes harmonizing and often clashing. Tempers flared like fiery Palash flow-

ers, fists flew, and if fate allowed, a few brawls erupted, only to be interrupted by loyal companions, stepping in to mend bruised egos.

What followed was an unraveling of human emotions as old as time. Once-feuding friends are now drenched in sentimentality, whispering apologies, leaning on each other's shoulders, their emotions spilling like the very wine they had savored. With slurred promises and wistful farewells, they parted ways, knowing they would return, time and again, to this sacred dance of camaraderie, nostalgia, and raw humanity.

### *Shimmering Night Skies and Legends*

Before electricity reached my village, summer nights transformed into boundless celestial retreats, where every evening was an open-air camping experience beneath the Milky Way's luminous embrace. People slept under vast canopies, gazing upon the unfettered brilliance of the stars, their visions so dazzling that they slipped effortlessly into the bedtime stories of elders.

At times, the Milky Way was a silver river of the cosmos becoming the Ganges descending from the heavens. Other times, it transformed into a diamond-studded baldric, a celestial adornment for the gods in their eternal battle against demons. And when time came to delve into our existence, the Milky Way became an arch of the heavens, separating the mortal realm from the divine.



*An old Banyan tree in the village*

Shooting stars and meteor showers pierced the stillness, their fleeting streaks adding dynamism to the composed star-studded skies. Beneath this celestial theater, the cold breeze rustled the banyan and neem trees, oozing a white noise, while crickets provided a chorus, and distant coyote howls added drama to the night's opera.

### *A Village Rekindling Its Legacy*

Like many villages, my village has borne the brunt of 'Razakar' atrocities, feudal oppression, and the 'Patelgiri' system during both the pre- and post-independence eras. Yet, it has gradually begun its quest to reclaim its past glory, one rooted in the rich heritage of the Kakatiya period (1163–1323 AD).

It is nestled between two man-made lakes, anchoring either end, alongside two old temples, positioned in the northeast and southwest corners. These centuries-old temples, crafted during the Kakatiya reign, stand as spiritual beacons, shaping the faith and traditions of the village.

A few kilometers to the east lies the sleeping giant of a mountain, its towering silhouette casting the first rays of sunlight upon the village every morning. With each dawn, as mist rises from the ancient waters and as temple bells echo through the air, my village continues its quiet resurgence, embracing both its past and the promise of its future.

## *The Enduring Spirit of the Village*

As years passed, the hump of the mountain gradually sank, its shoulders mined, chiseled away by time and ambition. Tar roads slithered into the village, stretching from distant lands, ushering in new goods and unfamiliar habits. Electricity and communication cables coiled through the settlement, gavage-feeding it with etiquette, knowledge, and innovation—yet hidden in the currents, restlessness, confusion, and greed crept in, uninvited intrusions into the quiet rhythm of life.

For centuries, a massive banyan tree had stood guard over one of the temples, its expansive canopy a refuge for annual carnivals, its roots tangled in the fabric of tradition. But as change unfurled across the village, the ancient tree succumbed to sorrow, dissolving into the earth, unable to bear the weight of transformation. Concrete monuments emerged, casting long shadows over what was once a sacred confluence of landscape and innocence.

Yes, change is the only constant, shaping and reshaping civilizations over roughly 2,500 generations since the first humans walked out of Africa, carrying the spirit of exploration to the farthest corners of the earth. Intellectual curiosity, defiance of stagnation, survival instincts, and the quest for meaning have propelled humanity forward, ascending the rungs of the evolutionary ladder—from hunter-gatherers to villages, chiefdoms, kingdoms, and, ultimately, states.

While it took us a million years to progress from mastering fire to discovering gravity, within a mere two centuries, we catapulted from harnessing the power of steam to building human-like robots and making the dead speak to us live using AI. The pace of change is now beyond exponential—though it must be regulated and controlled.



*A sunset by the villag*

### *But I digress!*

Everyone who leaves their village carries a fragment of it within their heart, leaving behind a piece of themselves in return. Whether they step into politics, law, medicine, engineering, literature, or business, or stand at the borders defending their homeland, they weave their village's legacy into distant landscapes, imprinting each new place with echoes of the past—making it familiar, comforting, and alive with memory.

As they pray for the steady progress of their village, one selfish desire always lingers—that somewhere within the village, tranquility, purity, and innocence remain untouched, preserved as a sanctuary, a place to return to when the weight of the world grows too heavy. They pray that their village will retain its resilience, guard itself against reckless change, and stand unshaken in its integrity—re-emerging, not as something unrecognizable, but as the true beacon of human spirit.



జ్ఞాపకాలు

# వర్షంలో నువ్వు! వర్షం అవతల నేను!

* ఎ. జగన్నాథశర్మ

ఈ డెబ్బయి ఏళ్ల వయసులో ప్రపంచ వింతలు ఏడే గాని, చిన్నతనంలో ప్రతిదీ వింతే! ప్రతిదీ అద్భుతమే! భామ నడకా, నడతా పెద్ద వింత. అదో అద్భుతం. పెద్ద కుటుంబంలో, పేద కుటుంబంలో పుట్టింది భామ. ఆరో తరగతిలో నాకు పరిచయం అయింది. చిరిగిన గౌనుతో వచ్చి నా పక్కన కూర్చుంది.

"నీ పేరు?" అడిగింది. చెప్పాను. నవ్వింది.

"నా పేరు భామ," అంది.

ఇటు పక్కన కూర్చున్న శీనుగాణ్ణి కూడా పలకరించింది. వాడి జుత్తు సవరించింది. వాడి షర్టు బటన్స్ పెట్టింది. వాడికి ఇష్టమైన నాలుగు మాటలు మాట్లాడి, వాడి దగ్గర నుంచి గుప్పెడు వేరుసెనగకాయలు ఎంచక్కా లాగేసుకుంది.

ఏది అడిగినా ఆమడ దూరం ఎడంగా ఉండే శీనుగాడు, అడగకుండానే భామకి గుప్పెడు వేరుసెనగ కాయలు ఇవ్వడం వింతనిపించింది. ఆశ్చర్యపోయాను. మర్నాడు రథయాత్ర.

"యాత్రకు వస్తావా?" అడిగింది భామ.

"వస్తాను, ఏం?" అడిగాను.

"కలిసి సరదాగా దొంగతనం చేద్దాం," అంది.

దొంగతనం అన్న మాటకే వణికిపోయాను. దొంగతనం చేస్తే... ఇంకేమయినా ఉందా? నాన్నగారికి తెలిసిం దంటే... తొక్కతీస్తారనుకున్నాను.

అయినా భామ పిలుపును కాదనలేకపోయాను.

రథయాత్ర ప్రారంభం అయింది.

వేలాదిగా జనం విరగబడ్డారు.

రకరకాల దుకాణాలు వెలిశాయి.

రంగురంగుల మిఠాయిలు అమ్మ జూపుతున్నారు.

నా చేయి పట్టుకుని, ఓ దుకాణం దగ్గరకు తీసుకుని వెళ్లింది భామ. అక్కడి మిఠాయిల్ని చూపించింది. ఇందులో నీకేదిష్టం అడిగింది. జీడిపప్పు చక్కీ అన్నాను.

చక్కగా అమర్చి, అమ్మకానికి ప్రదర్శనగా పెట్టిన జీడిపప్పు చక్కీ పళ్లెం దగ్గరకు లాక్కెళ్లింది నన్ను.

"నేను చక్కీ తీసి, నీకిస్తాను, నువ్వు దాన్ని జేబులో పెట్టుకుని చెక్కేయ్," అన్నది భామ.

"ఎక్కడకి?" అడిగాను.

"ఈ దుకాణానికి దూరంగా," అన్నది భామ. 'ఓరి అమాయకుడా' అన్నట్టుగా చూసింది నన్ను. తల కొట్టుకుంది.

చక్కీని దొంగిలించే ప్రయత్నంలో పడింది.

కిలోల్లో మిఠాయిలు కొంటున్నారంతా. తూకం తోనూ, డబ్బులు వసూలు చేయడంలోనూ బిజీగా ఉన్నాడు యజమాని. అయినా వెయ్యి కళ్లతో సరుకును కనిపెడుతున్నాడు.

యాత్రంటే పిల్లలు చేతివాటం చూపిస్తారని తెలుసు. ఆ చేతుల్ని గమనిస్తున్నాడతను.

చేతికందిన జీడిపప్పుచక్కీని విరిచే ప్రయత్నం చేసింది భామ. విరగలేదది. బరువుగా ఉండి, చిన్నాపెద్దా చక్కీలతో పళ్లాన్ని అంటిపెట్టుకుని ఉంది. అప్పుడు చక్కీ మొత్తాన్ని లాగిసేందుకు గట్టిగా ప్రయత్నించింది భామ. చక్కీనిలాగింది. అది రాలేదు సరికదా, చిన్నాచితకా చక్కీ లను చెల్లాచెదురుచేసింది. పళ్లాన్ని కుదిపేసి, కిందపడేట్టు చేసింది.

దబ్‌న కిందపడింది పళ్లెం. జీడిపప్పు చక్కీలన్నీ నేలపాలయ్యాయి. దానికి కారణం ఎవరో తెలిసిపో యింది యజమానికి. భామను పట్టుకున్నాడతను.

భామ యజమానికి దొరికిపోవడంతో నాకు భయం వేసింది. పరుగునవెళ్లి చాటుగా దాగాను.

భామ లెంపలు వాయించేశాడు యజమాని. కసి దీరక, కాలితో తన్నాడు. ఆ తన్నుకి దూరంగా వెళ్లి పడింది భామ.

నిన్ను పోలీసులకి అప్పజెబుతాను, పదంటూ లాక్కుని వెళ్తుంటే.. పేదపిల్ల! ఏదో కక్కుర్తిపడింది, వదిలేయ్! వారించాడు ఓ పెద్దమనిషి.

మీకు తెలీదయ్యా! ఈ ముండ... అని దుకాణం యజమాని, భామని బండబూతులు తిడుతుంటే...

ఆపవయ్యా! చెబుతుంటే వినవేం! కసిరాడు పెద్దమనిషి. దానితో భామను వదిలేశాడు యజమాని.

మండుతున్న చెంపలను నిమురుకుంటున్న భామను జాలిగా చూశాడు పెద్దమనిషి. రూపాయినోటు తీసిచ్చాడు.

దొంగతనం చెయ్యకు, తప్పు అన్నాడు. వెళ్లి పోయాడు.

రూపాయినోటుని చూస్తూ తిన్న దెబ్బలు మరచి పోయింది భామ. ఆనందించింది.

చాటుగా ఉన్న నన్ను చూసి, రమ్మంది.

భామను కలిశాన్నేను.

సినిమాకు పోదాం పద అంది. 'శభాష్ రాముడు' సినిమాకు తీసుకెళ్లింది. నేలక్లాసులో కూర్చుని ఇద్దరం సినిమా చూశాం.

ఏడవ తరగతి పూర్తి అయ్యేంతవరకూ భామతో అన్నీ ఇలాంటి అనుభవాలే! ఎనిమిదవ తరగతి నాటికి మా ఇద్దరి స్కూళ్లు వేరయిపోయాయి. దాంతో భామ గురించి నాకు తెలియకుండాపోయింది. పదవతరగతి పాసై జూనియర్ కాలేజీలో నేను జాయినయిననాటికి, భామ మళ్లీ నన్ను కలిసింది. ఇద్దరిదీ ఒకటే సెక్షన్! ఆసరికి భామ ఒళ్లుచేసి బాగుంది. పెద్దపెద్ద కళ్లూ, రెండు జళ్లూ బలేగా ఉంది. శీనుగాడు కూడ మా సెక్షనే!

ఇంటర్ సెకిండియర్‌లో అనుకుంటాను, భామ నన్ను అడిగిందిలా.

"మా ఇంట్లో ఎవరూ లేరు. అంతా పెళ్లికి విజయ నగరం వెళ్లారు. నేనొక్కదాన్నే ఉన్నాను. సాయంగా వస్తావా, రాత్రి ఇద్దరం కలసి పడుకుందాం."

'వస్తాను,' అని అందాం అనుకున్నానుగాని, ఎందుకో భయం వేసింది. రానన్నాను.

"నువ్వు రాకపోతే, శీనుగాణ్ణి పిలుస్తాను," అంది భామ.

పిలుచుకో అని నేననలేకపోయాను. తలొంచుకుని వచ్చేశాను అక్కణ్ణుంచి.

ఆ రాత్రి ఏం జరిగిందో ఏమో! మర్నాటినుంచి శీనుగాడికి బాగా దగ్గరయిపోయింది భామ. ఎక్కడపడితే అక్కడ ఇద్దరూ ఒక్కటిగా కనిపించసాగారు.

నాలుగునెలల తర్వాత కాలేజీ అంతటా ఓ వార్త 'గుప్'మంది. ఆ వార్త– భామకి అబార్షన్ అయింది.

శీనుగాడి చలవే అన్నారంతా.

నెల తర్వాత భామ, సెక్షన్‌కి వచ్చిందిగాని, ఎవరూ పలకరించిన పాపాన పోలేదు. ఇంటర్ అయిపోయింది.

డిగ్రీలో జాయినయ్యాను.

నేను బిఎస్‌సీ. భామేమో బిఏ.

డిగ్రీ మూడేళ్లూ భామని పలకరించానంటే పలకరించాను. లేదంటే లేదన్నట్టుగా గడిపేశాను. అంటీ ముట్టక ఉన్నాను.

డిగ్రీ పరీక్షలు అయ్యాయో లేదో... భామకి పెళ్ల యిందన్నారు. ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ అన్నారు. పెళ్లి కొడుకు ఎవరంటే... ఎవరికీ తెలియదన్నారు.

'ఇది కథ కాదు' సినిమా చూసేందుకు వెళ్లినప్పుడు, థియేటర్లో కలిసింది భామ. ఏడుస్తున్న ఏడాదిన్నరబిడ్డని ఓదారుస్తూ కనిపించింది.

"నీ పాపా?" అడిగాను. అవునన్నది భామ.

"మీవారెక్కడ?" అడిగాను.

"ఎవరికి తెలుసు? ఏడాదిగా కనిపించకుండా పోయాడు," అంది. నవ్వింది.

"నాతో సరదా తీరిపోయింది, బిడ్డని గిఫ్ట్‌గా ఇచ్చి పారిపోయాడు," అంది.

"ఏం చేస్తున్నావు?" అడిగాను.

"ఓ పిచ్చి కాన్వెంట్‌లో టీచర్‌గా పనిచేస్తున్నాను," అంది.

అంతలో సినిమా స్టార్టయింది.

పద పదంటూ థియేటర్లోకి దారితీసింది.

ఇంటర్వెల్‌లో పాప్‌కార్న్ కొనిస్తే, థాంక్స్ చెప్పింది.

సినిమా అయిపోయిన తర్వాత చూస్తే కనిపించ లేదు భామ. నన్ను తప్పించుకుని పారిపోయిందని పించింది.

ఉద్యోగం, పెళ్లి, పిల్లలు... పాతికేళ్లపాటు నా గొడవలో నేను పడిపోయాను. బెంగుళూర్‌లో సెటిలయ్యాను.

చెప్పడం మరచిపోయాను. చిన్నతనం నుంచీ వయొలిన్ అంటే నాకిష్టం. ఊరిలోనే సంగీతం మాస్టారు దగ్గర ఓ అయిదేళ్లపాటు వయొలిన్ నేర్చుకున్నాను. వడ్లమాని నరసింహదాసుగారి హరికథకు ఆరేడుసార్లు వయొలిన్ వాయించాను కూడా. అప్పుడాయన పదకొండు రూపాయలిచ్చారు.

నాకు తోచిన పారితోషికం ఇస్తున్నాను, తీసుకో అన్నారు. ఆశీర్వదించారు. దాసుగారు మంచినీళ్లు తాగి, కాసేపు ఊపిరి పీల్చుకునేందుకు పక్కకి వెళ్లినప్పుడు, వయొలిన్ మీద సినిమాపాటలు వాయించమనేవారు నిర్వాహకులు. అప్పుడు నేను 'పగలే వెన్నెల! జగమే ఊయల', 'నీ లీల పాడెద దేవా!' పాటలనూ వాయించే వాణ్ణి. వాటికి ఆ రోజుల్లో బాగా ఆదరణ ఉండేది. దాసు గారి పారితోషికం కన్నా నాకప్పుడు చదివింపులుగా వంద రూపాయలు పైబడే వచ్చేవి. ఆ డబ్బు నా సినిమాఖర్చుకీ, సిగరెట్ల ఖర్చుకీ సరిపోయేది.

పరీక్షల్లో కూడా వయొలిన్ ప్రాక్టీసు చేస్తూ కూర్చునే వాణ్ణి. కాసేపు రిలాక్సయ్యేవాణ్ణి. ఆ అలవాటు ఇప్పుడీ డెబ్బయ్యేళ్ల వయసులో కూడా పోలేదు. పాటలూ, కీర్తనలూ వాయిస్తూ కూర్చుంటున్నాను. ఊసుపోతోంది.

ఊరికి రా! వయొలిన్ వాయించు. ఇక్కడ కూడా ఊసుపోతుంది అన్నది మిత్రబృందం. ఊరికి ఆహ్వానిం చింది. ఆ బృందంలో శీనుగాడు కూడా ఉన్నాడు. సరేనని ఊరికొచ్చాను.

మిత్రబృందం చందాలు వేసుకుని, ఊరిలో రామా లయాన్ని నిర్మించింది. ఆ ఉత్సవాల్లో నా వయొలిన్ ప్రోగ్రాం పెట్టింది. కాదనలేకపోయాను.

ప్రోగ్రాం బంపర్ సక్సస్! వయోలిన్ మీద నా కీర్తనలూ, పాటలూ శ్రోతలను బాగా అలరించాయి. ఆనందింపజేశాయి. ఆఖర్లో నాకు పారితోషికం ఇచ్చి, హారతి పట్టినప్పుడు ముత్తయిదువుల్లో ఓ ముత్తయిదువును భామగా గుర్తించాను. 'భామా,' అన్నాను.

"స్టేజి దిగి రా, మాట్లాడుకుందాం," అంది భామ.

కాస్సేపటికి ఆలయం వెనుక బాదంచెట్టు నీడలో భామను కలిశాను.

"దెబ్బయ్యేళ్లొచ్చినా గట్టిగానే ఉన్నావు, బాగున్నావు," అంది భామ. నవ్వింది. నవ్వినప్పుడు ఆమె పళ్లవైపు చూశాను. ఒక్క పన్ను కూడా ఊడలేదు.

"నీకు ఒక్క పన్ను కూడా ఊడలేదు. నాకు చూడు, ముందు పళ్లు పోయి, ఎంత అసహ్యంగా ఉన్నానో," అన్నాను.

"నాకు ముందు పళ్లే ఊడలేదు. వెనక దంతాలన్నీ పోయాయి," అంది భామ. "అసహ్యంగా ఏమీలేవు. బాగానే ఉన్నావు," అంది. నవ్వింది.

"ఏం చేస్తున్నావు? ఎలా ఉన్నావు? అన్నట్టు నీకో అమ్మాయి కదా, తనేం చేస్తోంది?" అడిగాను.

"పెళ్లి చేసుకుని, పిల్లాపాపలతో హాయిగా ఉంది."

"ఎక్కడ?"

"అమెరికాలోనో, ఆస్ట్రేలియాలోనో... పెద్దగా తెలియదు."

"అదేంటది?"

"నాకు పెళ్లి కాకుండానే అబార్షన్ అయిందట! నేను ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్నాట్ట! మొగుణ్ణి కాదను కున్నాట్ట! నాకు పిల్లల్ని పెంచడం రాదట! ఇంకా అనే కానేక కారణాలతో మా అమ్మాయి కూడా వాళ్ల నాన్నలాగే నన్ను ఒదిలేసింది. వెళ్లిపోయింది. ఇదంతా జరిగి, ముప్ఫయి, ముప్ఫయి అయిదేళ్లయింది," అంది భామ.

తల తిరిగినట్టయింది. రెండు క్షణాలు గట్టిగా కళ్లు మూసుకున్నాను. తర్వాత తెరచి, చూశాను.

"ఏమైంది?" కంగారుపడింది భామ.

ఏం కాలేదన్నాను.

"ఇప్పుడు బ్రతుకుతెరువేంటి? ఏం చేస్తున్నావు?" అడిగాను.

"రెండిళ్లలో వంటచేస్తున్నాను. పొద్దున ఓ ఇంట్లోనూ, రాత్రి ఇంకో ఇంట్లోనూ తిండి జరిగి పోతోంది. పైగా ఆరువేలు సంపాదిస్తున్నాను, సరిపో తోంది," అంది భామ.

"ఎక్కడ ఉంటున్నావు?"

"వెయ్యి రూపాయలకి సింగిల్ బెడ్‌రూం దొరికింది. కొంచెం ఊరికి దూరం. అందులో ఉంటున్నాను," అంది.

అడగాలా? వద్దా? అని కిందుమీదులవలేదు. అడిగేశాను.

"శీనుగాణ్ణి అంతలా అంటిపెట్టుకుని తిరిగావుకదా, వాడేం సాయం చెయ్యడంలేదా?"

"ఎందుకు చేయడంలేదు? వాడివల్లే ఇలా ఉన్నాను. నాపరంగా అప్పుడేకాదు, ఇప్పుడూ శీను నిందలు భరిస్తున్నాడు. అయినా చేయాల్సిన సాయం చేస్తూనే ఉన్నాడు. వాడు దేవుడు," అంది భామ.

శీనుని దేవుణ్ణి చేసింది భామ.

నాకు మతిపోయింది.

పొద్దున నుంచి జల్లు కురుస్తూనే ఉంది. ఇప్పుడది వర్షం అయింది. పెద్ద వర్షమే!

"వస్తాను, ఇప్పటికే బాగా పొద్దుపోయింది," అంది భామ. వర్షంలోకి నడిచింది.

"కాస్సేపాగు, వర్షం తగ్గనీ," అన్నాను.

"ఈ వర్షం ఇక తగ్గదు. మన ఊరి వర్షం గురించి నీకు తెలియదా?" అంది భామ.

వర్షంలో తడుస్తూ నడచి వెళ్లిపోయింది.

నాకు తెలిసి, వర్షానికి వైద్యం తెలుసు. అది చింత లను దూరంచేస్తుంది. మనసును శుద్ధి చేస్తుంది. మనిషికి ధైర్యాన్నిస్తుంది. ఆ ధైర్యంతోనే భామ బతికేస్తుందను కున్నాను.

నో డౌట్! భామ ఎనిమిదవ వింత అనుకున్నాను. అలా అనుకున్నప్పుడు ఎందుకో... కళ్లు చెమర్చాయి.



జలపతి & శ్రీ అట్లూరి

# మళ్లీ ఖాకీవనంలోకి కథానాయకులు!

*కొన్ని పాత్రలకు ఎప్పుడూ ప్రజాదరణ ఉంటుంది. తాత్కాలికంగా అప్పుడప్పుడూ అవి ట్రెండ్‌లో ఉండకపోవచ్చు. కానీ ఎప్పుడూ మొత్తంగా ఫేడ్ అవుట్ అవ్వవు. అలాంటి పాత్ర... పోలీస్ అధికారి. బ్లాక్ అండ్ వైట్ కాలం నుంచి ఇప్పటివరకు ప్రతి హీరో ఆ పాత్రలో కనిపించారు. ఎప్పటి నుంచో పోలీసు పాత్రలు విజయాలకు సూత్రంగా నిలుస్తూ వస్తున్నాయి. చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్, రాజశేఖర్ మొదలుకొని ఆఖరికి సాయికుమార్ వరకు కనిపించని నాలుగో సింహంగా అదరగొట్టారు.*

*కొత్త తరం పెద్ద హీరోల్లో దాదాపు అందరూ పవన్ కళ్యాణ్ (గబ్బర్ సింగ్), మహేష్‌బాబు (పోకిరి), ఎన్టీఆర్ (టెంపర్), రామ్‌చరణ్ (ధ్రువ), రవితేజ (విక్రమార్కుడు) పోలీసులుగా కనిపించి కళ్లు చెదిరే విజయాలు అందుకున్నారు. విశ్వక్‌సేన్, అడివి శేష్ వంటి యువతరం కథానాయకులు కూడా పోలీసులుగా మారారు. ఇటీవలే నాని కూడా 'హిట్ 3'లో పోలీస్‌గా కనిపించారు. అయితే ఇప్పటివరకు పోలీస్‌గా నటించని హీరోలు కూడా ఉన్నారు. ఇందుకు ప్రభాస్ పేరు ప్రముఖంగా చెప్పకోవచ్చు.*

*అందుకే ప్రభాస్ కూడా ఇప్పుడు అలాంటి పోలీసు స్టోరీని ఒప్పుకున్నారు. అలాగే మరికొందరు యువ హీరోలు కూడా అదే బాటలో వెళ్తున్నారు. వీళ్లేకాదు సీనియర్ హీరోలు కూడా మరోసారి ఖాకీవనంలోకి అడుగుపెడుతున్నారు.*

*గ్రాఫిక్స్‌తో కూడిన భారీ ఫాంటసీ చిత్రాల వరద సాగుతూనే ఉంది. వారికి తాత్కాలిక బ్రేక్ ఇస్తూ పలువురు కథానాయకులు మళ్లీ పోలీసు కథలకు ఓటేస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న అలాంటి చిత్రాలపై ఒక లుక్కేద్దాం.*

### *రజినీకాంత్*

సూపర్‌స్టార్ రజినీకాంత్ అనగానే నరసింహ, దళపతి, బాషా, రోబో, శివాజీ... ఇలాంటి చిత్రాల్లోని పాత్రలు గుర్తొస్తాయి. ఈ తరానికి ఆయనని కూడా పోలీసు అధికారిగా చూపిస్తే ఎలా ఉంటుంది అని దర్శకుడు నెల్సన్ ఆలోచనకి ప్రతిరూపం... జైలర్. తమిళనాటే కాదు తెలుగు రాష్ట్రాల్లో కూడా జైలర్ బ్రహ్మాండంగా ఆడింది. రిటైర్ పోలీసుగా రజినీకాంత్ అదరగొట్టారు.

ఆ సినిమాకి ఇప్పుడు సీక్వెల్ రూపొందుతోంది. త్వరలోనే చిత్రీకరణ జరుపుకోనుంది జైలర్ 2. ఇందులో రజినీకాంత్ ఖాకీదుస్తులు వేసుకొని కనిపిస్తారు. ఈ సినిమాలో ఒక కీలకపాత్రని నందమూరి బాలకృష్ణ పోషిస్తారు. బాలయ్య కూడా అందులో పోలీస్‌గానే కనిపిస్తారట. ఇలా ఒకే సినిమాలో డబుల్ బొనాంజా అన్న మాట.



## ప్రభాస్

ప్రభాస్ త్వరలోనే 25వ చిత్రం చెయ్యబోతున్నారు. ఇన్నేళ్ల కెరీర్లో ప్రభాస్ ఇంతవరకు పోలీసు అధికారిగా నటించలేదు. ఖాకీ వేసుకోలేదు, లాఠీ పట్టలేదు. తమ అభిమాన హీరోని ఖాకీ దుస్తుల్లో చూడాలనుకుంటున్న ప్రభాస్ ఫ్యాన్స్‌కి ఇప్పుడు ఆ కోరిక తీరబోతోంది.

దర్శకుడు సందీప్ వంగా ప్రభాస్‌ని పోలీస్ ఆఫీసర్ గా చూపించబోతున్నాడు. విజయ్ దేవరకొండని అర్జున్ రెడ్డిగా, రణబీర్‌కపూర్‌ని యానిమల్‌గా చూపించిన వంగా ప్రభాస్‌ని పోలీసు యూనిఫామ్‌లో ప్రెజెంట్ చేయ నున్నారు. త్వరలోనే ఈ సినిమా స్టార్ట్ అవుతుంది. అంత ర్జాతీయ డ్రగ్ మాఫియాని ఛేదించే ఒక నిజాయితీగల పోలీసు అధికారిగా ప్రభాస్ నటిస్తున్నారు ఇందులో.

## పవన్‌కల్యాణ్

ప్రతి హీరోకి ఒక సెంటిమెంట్ ఉంటుంది. ఇక మెగాస్టార్ కుటుంబంలో ఉన్న హీరోలందరికీ ఒకే సెంటి మెంట్ ఉంది. అదేంటంటే పోలీసు పాత్రల్లో కనిపిస్తే బ్లాక్‌బస్టర్ ఇస్తుందనేది వారి నమ్మకం. చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్‌చరణ్ పోలీసు సినిమాలు చేసి సెన్సేషనల్ హిట్స్ అందుకున్నారు. ముఖ్యంగా పవన్‌కల్యాణ్‌ని ఖాకీదుస్తుల్లో చూస్తే ఆ కిక్కే వేరు అభిమానులకు.

*గబ్బర్‌సింగ్* సినిమా పవన్‌కల్యాణ్ కెరీర్‌లో ప్రత్యేకం. *ఖుషి*, *అత్తారింటికి దారేది* వంటి రికార్డులు తిరగరాసిన సినిమాలు చాలా ఉన్నాయి పవన్‌కల్యాణ్ కెరీర్‌లో. కానీ *గబ్బర్‌సింగ్* విజయం, అందులో పవన్ కల్యాణ్ నటన, పోలీసుగా పవన్ మేనరిజమ్స్ ప్రేక్షకులను బాగా అలరించాయి. అందుకే, అదే దర్శకుడు ఇప్పుడు మరోసారి పవన్‌కల్యాణ్ పోలీస్ 'సింగ్'గా చూపించ బోతున్నారు. *గబ్బర్‌సింగ్* ఇప్పుడు *భగత్‌సింగ్* అయ్యారు.

హరీష్‌శంకర్, పవన్‌కల్యాణ్ కలయికలో రూపొందుతోన్న కొత్త చిత్రం *ఉస్తాద్ భగత్‌సింగ్*. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే హైదరాబాద్‌లో మొదలైంది.





వచ్చే ఏడాది విడుదల కానుంది. భగత్‌సింగ్ అనే పోలీసుగా పవన్‌కళ్యాణ్ దర్శనమిస్తారు ఇందులో.

### రవితేజ

రవితేజని మాస్ మహారాజా అని పిలుస్తారు. ఆయన చేసిన పాత్రలు అలాంటివి. మంచి దొంగగా కిక్ వంటి చిత్రాల్లో దుమ్ము రేపిన రవితేజ పోలీసుగా కూడా ఒక మార్క్ చూపించారు. ముఖ్యంగా రాజమౌళి డైరెక్షన్‌లో రూపొందిన *విక్రమార్కుడు* చిత్రంలో రోషం, మీసం ఉన్న పోలీసుగా నటించిన తీరు సూపర్. ఆ సినిమాని తమిళ్‌లో రీమేక్ చేసినా, హిందీలో చేసినా రవితేజ నటనకి దగ్గిరికి రాలేకపోయారు ఆ నటులు. అంతగా రవితేజ పోలీసు పాత్రలో జీవించారు.

ఇప్పుడు మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ పాత్రలోనే మనం రవితేజని చూడబోతున్నాం. మాస్‌జాతర చిత్రంలో రౌడీల భరతం పట్టే లాఠీరాజాగా రవితేజ కనిపిస్తాడు. పోలీసుపాత్రతో మళ్లీ భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకోవాలని ఆశ పడుతున్నారు. కొత్త దర్శకుడు భాను బోగవరపు తీస్తున్న ఈ చిత్రాన్ని సితార సంస్థ నిర్మిస్తోంది. ఈ ఆగస్టులో విడుదల కానుంది మాస్ జాతర.

### విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ నేటి తరం ప్రతినిధి. యువ హీరో. సో, ఇప్పటివరకు అన్నీ యువతకు నచ్చే పాత్రలే చేశారు. ఎక్కువగా స్టూడెంట్‌గా, కొత్తగా ఉద్యోగంలో చేరిన యువకుడిగా, మిలిటరీ అధికారిగా కనిపించాడు విజయ్ దేవరకొండ. మొదటిసారిగా విజయ్ దేవరకొండ ఒక పాతకాలపు పోలీసు అధికారిగా దర్శనమివ్వనున్నారు.

కింగ్‌డమ్ అనే సినిమా ఇటీవలే పూర్తిచేశాడు విజయ్ దేవరకొండ. జెర్సీ వంటి ఉత్తమ చిత్రాన్ని తీసిన దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ సినిమాకి డైరెక్టర్. వచ్చే నెల విడుదల కానుంది. ఈ సినిమాలో రహస్య పోలీసుగా కనిపిస్తాడు విజయ్ దేవరకొండ. పీరియడ్ సినిమా ఇది.

### కార్తీ

కార్తీ తమిళ హీరోనే. కానీ తెలుగువాళ్లకు చాలా ఇష్టమైన హీరో. చక్కగా తెలుగులో మాట్లాడుతాడు. సొంతంగా డబ్బింగ్ చెప్పుకుంటాడు. అందుకే కార్తీకి తెలుగులో చాలామంది అభిమానులు ఉన్నారు. ఇప్పటికే తెలుగులో ఊపిరి వంటి సినిమాల్లో నటించిన కార్తీ మరో తెలుగు సినిమా చెయ్యబోతున్నాడు.

ఈ రీ ఎంట్రీలో కార్తీ ఖాకీ దుస్తుల్లో అగుపిస్తాడు. నాని హీరోగా నటించిన *హిట్ 3* ఇటీవలే విడుదలయింది. ఆ సినిమా చివర్లో కార్తీ పోలీస్ ఆఫీసర్ వీరప్పన్‌గా ఎంట్రీ ఇచ్చాడు. *హిట్ 4*లో కార్తీ హీరో అన్నమాట. వచ్చే ఏడాది ఈ సినిమా షూటింగ్ మొదలవుతుంది.

### విశ్వక్‌సేన్

విశ్వక్‌సేన్‌తోనే హిట్ అనే సిరీస్ మొదలైంది. ఆ సినిమాలో రుద్రరాజు అనే పోలీసుగా నటించాడు ఈ కుర్ర హీరో. చాలా గ్యాప్ తర్వాత మళ్లీ పోలీస్ పాత్ర పోషించనున్నాడు. సుధాకర్ చెరుకూరి నిర్మించే కొత్త సినిమాలో ఖాకీ దుస్తులు వేసుకోనున్నాడు విశ్వక్‌సేన్. ఈ సినిమా త్వరలోనే షూటింగ్ జరుపుకోనుంది.

### మంచు మనోజ్

మంచు మనోజ్ ఒకప్పుడు మంచి మార్కెట్ ఉన్న హీరో. కానీ రకరకాల కారణాలవల్ల కెరీర్ పాడు చేసుకున్నాడు. కొంత గ్యాప్ తర్వాత సినిమాలపై దృష్టి పెట్టాడు. ఇప్పటికే భైరవం అనే సినిమాలో నటించాడు. అది విడుదలయింది. అలాగే రక్షక్ అనే పేరుతో కొత్త సినిమా మొదలుపెట్టాడు. ఇందులో మనోజ్ పోలీసుగా కనిపిస్తాడు.

# IFFCO Kisan Special Economic Zone at Nellore in Andhra Pradesh

A golden opportunity for Investors and Entrepreneurs to setup a Service / Manufacturing facilities in an Industrial Park with Plug and Play Facilities

- ❖ Spread over 2,776.23 Acres [about 1,125 Hectares (Ha)].
- ❖ Placed at a strategically suitable, logistically convenient location in South India.




- ❖ Special focus on Agriculture / Food related industries apart from all other categories of Industries.
- ❖ Availability of small as well as large parcels of land.
- ❖ Ready and assured availability of Land, Power, Water, Office Space, in a secure environment with 27 km Boundary Wall.
- ❖ Attractive incentives from Govt. of A.P and Government of India.
- ❖ About IFFCO Kisan SEZ (IKSEZ):
  - o A wholly owned subsidiary of globally reputed 'Indian Farmers Fertiliser Cooperative Limited (IFFCO) which is promoted by about 36000 cooperative societies.
  - o IFFCO is a globally acclaimed cooperative and largest Producer & Supplier of Fertilisers in India and well known for innovative initiatives including Nano-Fertilisers.
  - o IKSEZ is an innovative diversification to promote industries, economic growth, employment and development.


Office Building


Pump House at Kanigiri Reservoir


Pumps for 10 MGD Water Supply




Boundary Wall


Conference Room

## Logistical Advantage of IKSEZ

**Air**

- ➢ Chennai - 190 km (3.5 Hrs by Road)
- ➢ Tirupati - 140 km (2.5 Hrs by Road)
- ➢ Vijayawada - 250 km (4.0 Hrs by Road)
- ➢ Upcoming Airport of Nellore coming up very close to site

**Sea**

- ➢ Krishnapatnam Port - 50 km
- ➢ Chennai Port - 200 km

**Road**:

- ➢ Six lane major National Highway (NH-16) connecting Chennai to Kolkata passes through the site – NH frontage of 8.2 km.

**Rail**:

- ➢ Grand Trunk (Chennai to Kolkata) twin lines adjacent to site.

**Contact Email: ceooffice@iffcosez.in, Mobile: +91 9652993599**
**Address: IFFCO Kisan SEZ Limited, Racharlapadu, Kodavalur Mandal, SPSR**

# Unveiling The Box Of Your Luxury Home

## SESHAIAH BELLAM
Realtor, DFW Area

SESHAIAH BELLAM



I am a realtor, and I work for REKonnection, LLC, Texas.
I can **assist/guide you in Buying/Selling single-family residential houses or leasing-related transactions in Texas**
(Anywhere in Texas including Dallas, Austin, and Houston areas).
I work full-time in Real estate so I can better take care of your needs on time. I can help you find your dream home or investment home. If you are a Buyer or Seller or want to invest your money in finding homes, or you would like to lease / rent your house, don't hesitate to contact me. For new homes only taking $500 and the rest will be given to the buyer.
If you have any questions, please feel free to reach out.
Thank you and you have a great day.

(602) 625-1999 | seshu.realtor@gmail.com | REKONNECTION LLC

**$500 Commission only for New Homes**